


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 16-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 241 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అవినీతి నిర్మూలనకు సమిష్టిగా పోరాడుదాం

- దేశాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి
- కష్టసాధ్యమే అయినా సుసాధ్యమే
- పారదర్శక పాలన వలనే సంక్షేమ ఫలాలు
- నీతి ఆయోగ్ ప్రారంభ సందేశంలో ప్రధాని మోదీ



*భారత్‌ను వృద్ధిలోకి తీసుకురావాలనే లక్ష్యం సవాలే.. అయితే సమష్టి కృషితో ఆ లక్ష్యాన్ని సాధించడం సాధ్యమే*

దిల్లీ: వచ్చే ఐదేళ్లలో 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ గల దేశంగా భారత్‌ను వృద్ధిలోకి తీసుకురావాలనే లక్ష్యం సవాలేనని, అయితే సమష్టి కృషితో ఆ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నీతి ఆయోగ్ పాలక మండలి ఐదో సమావేశం శనివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగించిన మోదీ.. రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేశారు. సబ్‌కా సాథ్, సబ్ కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే నినాదాన్ని ఆచరణలో పెట్టడంలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషిస్తోందని మోదీ అన్నారు. ఎన్నికల సమరం పూర్తయ్యిందని, ఇక దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జీడీపీ వృద్ధి కోసం జిల్లా స్థాయి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. పేదరికం, నిరుద్యోగం, కరవు, వరదలు, కాలుష్యం, అవినీతి, హింసపై సమష్టిగా పోరాడాలన్నారు.

నీటి ఎద్దడిని తీర్చేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని అన్నారు. నీటి సంరక్షణ, నిర్వహణపై ప్రజలకు తరువాయి 2లో..

### మా పరిస్థితి ఇదీ.. ఆదుకోండి

**ప్రత్యేక హోదా ఆవశ్యకతను ప్రస్తావించిన సీఎం**



ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన దిల్లీలో జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఆవశ్యకతపై నివేదిక సమర్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రధాని నరేంద్ర మోదీ, పలు రాష్ట్రాల తరువాయి 2లో..

## ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**రాజధానిపై అపోహలు అనవసరం**

**పేదలకు గృహ వసతి కల్పిస్తాం**

**బాధ్యతలు స్వీకరించిన బొత్స, మోపిదేవి, అనిల్‌కుమార్**



అమరావతి: రాజధానిపై అపోహలు అనవసరమని, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. బొత్స సత్యనారాయణ శనివారం సచివాలయంలో రెండో బ్లాక్‌లో మున్సిపల్ శాఖ మంత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి బొత్స తరువాయి 2లో..

## ప్రత్యేక హోదాపైనే దృష్టిపెట్టండి



**సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలి**

**వైకాపా ఎంపీలకు సీఎం జగన్ దిశానిర్దేశం**

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వచ్చే వరకు అడుగుతూనే ఉండాలని, కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు ఎప్పటికప్పుడు గళం వినిపించాలని వైకాపా అధినేత, ఏపీ సీఎం జగన్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దిల్లీలోని ఏపీ భవన్‌లో జగన్ అధ్యక్షతన నిర్వహించిన వైకాపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా సమాలోచనలు చేశారు. సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా తరువాయి 2లో..

## సుపరిపాలనే ధ్యేయం కావాలి



వార్త 2వ పేజీలో..

## పాలసేకరణ ధర పెంపుతో లబ్ధి



విజయవాడః పాడి పరిశ్రమ, మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ తెలిపారు.

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన రైతుల నుంచి పప్పుధాన్యాల కొనుగోలుకు రూ.100కోట్లు విడుదలపై తొలి సంతకం చేశారు. పాడి రైతు కోసం లీటర్ పాలకు నాలుగు రూపాయిలు పెంచుతున్నామని, దీని వల్ల ప్రభుత్వంపై రూ.220 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. పాల సేకరణ ధర పెంపుతో 9లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని మంత్రి మోపిదేవి పేర్కొన్నారు.

అన్నదాత సుభిక్షంగా ఉండడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్యేయమని ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పుత్తూరు మున్సిపాలిటీకి తెలుగు గంగ నుంచి 1.3 టీఎంసీల తాగునీరు అందించే ఫైల్‌పై ఆయన తొలి సంతకం చేశారు. అనుభవం లేకున్నా తనపై నమ్మకంతో జల వనరుల శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తనకు అప్పగించారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

తనకు అప్పగించిన బాధ్యతను ఓ సవాల్‌గా తీసుకుని పని చేస్తానని తెలిపారు. ఇరిగేషన్ శాఖను పారదర్శకంగా చేస్తామని, ఇతర శాఖల కన్నా బెస్ట్ శాఖగా చేస్తామని మంత్రి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రారంభించిన ప్రతి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని అన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ తరువాయి 2లో..

## నిబంధనల ప్రకారమే తనిఖీ చేశాం

- వైకాపా నాయకుల సమాధానం
- చంద్రబాబుకు చెప్పే తనిఖీలు
- ఎమ్మెల్యే జోగి రమేష్



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబును గన్నవరం విమానాశ్రయంలో తనిఖీలు చేసి అవమాన పరిచినట్లు వస్తున్న విమర్శలకు వైకాపా సమాధానమిచ్చింది. ఎయిర్ పోర్ట్ అథారిటీ నిబంధనల ప్రకారమే ఆయనను తనిఖీ చేశారని, ఈ విషయాన్ని చంద్రబాబుకు చెప్పే చేశారని ఆ పార్టీ ఎమ్మెల్యే జోగి రమేష్ చెప్పారు. ఈ మేరకు ఆయన వైకాపా రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ప్రతిపక్ష నేత అయ్యాక తనిఖీ చేయడం ఇది రెండోసారి అని ఆయన వివరించారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయంటూ.. తెదేపా వర్క్‌షాప్‌లో చంద్రబాబు ప్రస్తావించడాన్ని రమేష్ తప్పుబట్టారు. ఏ వ్యక్తిపైనా, ఏ పార్టీకి చెందిన వ్యక్తులపైనా ఎలాంటి దాడులూ చేయరాదని సీఎం జగన్ హెచ్చరించారని చెప్పారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు వారు అధికారులపైనా, కార్మికులపైనా, అంగన్‌వాడీ ఉద్యోగులపైనా జరిగిన దాడులను తప్పుపట్టారు.






## ఏపీ మంత్రి పుష్పశ్రీవాణికి తప్పిన ముప్పు

**కుప్పకూలిన సభావేదిక**



భోగాపురం: ఏపీ ఉపముఖ్యమంత్రి, గిరిజన శాఖమంత్రి పుష్పశ్రీవాణికి తృటిలో ప్రమాదం తప్పింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పుష్పశ్రీవాణి తొలిసారిగా సొంత తరువాయి 2లో..




# పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యం



రైతులకు బోనస్లు పంపిణీ చేస్తున్న డెయిరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి

గొలుగొండ : పాడి రైతుల విశాఖ డెయిరీ లక్ష్యమని డెయిరీ రూరల్ సూపర్‌వైజర్ మోహన్ అన్నారు. శనివారం మండలంలో గైరంపేట గ్రామంలో పాడి రైతులకు విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఏరువాక నగదును బోనస్ రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ రైతుల సంక్షేమం కోసమే ఎల్లవేళలా పని చేస్తుందన్నారు. డెయిరీ అమలు చేస్తున్న పథకాలు అన్నింటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్య క్రమంలో 38 మంది పాడి రైతులకు 78 వేల రూపాయల ఏరువాక నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు శీరంరెడ్డి వరలక్ష్మి, కార్య దర్శి మిడతాన సూరి బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అప్పన్న గోసంరక్షణార్ధం లక్ష విరాళం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారి గోశాల యందు గల గోవుల సంరక్షణార్ధం విశాఖపట్నం విశాలాక్షినగర్ ప్రాంతానికి చెందిన యెన్.నర్సింగరావు 1,00,116రూపాయలను ఈ చెక్ ను అప్పన్నధర్మనం.అనంతరం ఆలయ ఏఈఓ ఆర్‌వీఎస్ ప్రసాద్‌కి అందజేయటం జరిగింది.

## జగన్మాత సేవలో సభాపతి తమ్మినేని సీతారాం

విజయవాడ : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను శాసన సభాపతి తమ్మినేని సీతారాం శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయనను దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించగా... వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో కోటేశ్వరమ్మ అమ్మవారి చిత్ర పటం, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

# ప్రతి రైతు కుటుంబంలో సంతోషమే తమ లక్ష్యం : మంత్రి కన్నబాబు



రావులపాలెం : ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తనకు తూర్పుగోదావరి జిల్లా నుంచి కేబినేట్‌లో అవకాశం కల్పించినందుకు మంత్రి వర్యులు కురసాల కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం తూర్పుగోదావరి జిల్లాలో అడుగుపెట్టిన సందర్భముగా స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ముందుగా స్థానిక కెవిఆర్ జంక్షన్ వద్ద దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సం॥ల నుండి వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు అనేక కష్టాలు పడ్డారని, రాష్ట్రంలో సుపరిపాలన అందించండి అని ప్రజలు జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించారని, ఆంధ్రప్రదేశ్‌లో 151 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకొని ఇంతటి పెద్ద విజయం సాధించిన ఘనత ఒక్క వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి ఫలితమేనని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి పెద్ద ఘన విజయం ముందెవరికి దక్కలేదని, ఎన్‌టి రామారావు పార్టీని స్థాపించినపుడు కూడా ఇంతటి ఘన విజయం రాలేదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమానికి, ప్రజా సేవకు పనిచేస్తానే తప్ప వేరే ఆలోచన చేయనని తెలిపారు. ముఖ్యమంత్రి గత 15 రోజుల్లో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం చేయాలనే దాదాపు 30 ఏళ్ళ కలను సాకారం చేసామని, దీంతో 54 వేల మంది ఉద్యోగులకు ఊరట కలుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖలో దాన్యం కొనుగోళ్ళకు, రైతుల అవసరాలకు 4800 కోట్ల ఋణాలు దారి మళ్ళించడంతో మూడు నెలలుగా రైతులనుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేయలేని స్థితిలో రాష్ట్రం ఉందని, 932 కోట్ల రూపాయల కరువు నివారణ కేంద్ర నిధులు కరువు నివారణకు వాడకుండా మళ్ళించారని, ఈ విధంగా రాష్ట్రం దయనీయ స్థితిలో తయారు చేసి, రాష్ట్రంలో ఏంజరుగుతుందో అన్న విధంగా చంద్రబాబు 5 ఏళ్ళ పాలన కొనసాగిందని, వ్యవసాయ శాఖ, సహకారశాఖ, వ్యవసాయ అనుబంధ శాఖ ఉద్యానవనశాఖలు తూర్పుగోదావరి జిల్లాకు కేటాయించారని, తనకు వ్యవసాయశాఖ, సహకారశాఖ, విద్యాశాఖలు కేటాయించారని, మంత్రివర్యులు పిల్లి శుభాష్‌చంద్రబోస్‌కు ఉప ముఖ్యమంత్రిగాను, స్టాంప్పు & రిజిస్ట్రేషన్ శాఖను, మరో మంత్రివర్యులు విశ్వరూప్‌కు శాంఘిక సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి కేటాయించారని, ముఖ్యమైన శాఖలు జిల్లాకు కేటాయించారని తెలిపారు.

ఈ పరిపాలనలో తప్పకుండా ఆయన ఇచ్చిన బాధ్యతలు వమ్ము చేయకుండా పనిచేస్తామని, ప్రతి ఒక్క రైతుకు ఉపయోగపడే విధంగా పనిచేస్తామని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రథమ ఎజెండాగా పనిచేస్తామని, ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని, భవిష్యత్తులో రైతులు సంక్షోభాన్ని ఎదుర్కోకుండా ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని, అక్టోబరు 17 నుంచి రైతు భరోసా ఇస్తామని, వడ్డీలేని ఋణాలు, ఉచిత బోర్లు మన ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇక భవిష్యత్తులో ప్రతి విషయంలో ప్రజల మన్ననలు పొందే విధంగా తమ పాలన కొనసాగుతుందని తెలిపారు.



# రైల్వ్‌బ్రిడ్జిల భూ సేకరణ సమస్యలను పరిష్కరించండి..జెఏసి



అమలాపురం : బోడస్కుర్రు, దిండి లవద్ద రైల్వ్‌బ్రిడ్జిల నిర్మాణం ఇంతవరకూ ప్రారంభం కాని నేపధ్యంలో ...కోనసీమ జెఏసి కార్యవర్గం కన్వీనర్ బండారు రామోహన్‌రావు ఆద్వర్యంలో ఆర్‌డిఒ రమణతో బేటీ అయింది. సంవత్సరం క్రితం 2 బ్రిడ్జిలకు టెండర్లు ఖరారు అయినప్పటికీ సంభంతిత నిర్మాణ సంస్థకు భూమిని ప్రభుత్వ అధికారులు అప్పచెప్పకపోవడం పట్ల జెఏసి కార్యవర్గం ఆవేదనను ఆర్‌బిఓ ముందు వెళ్ళబుచ్చింది. నిర్మాణసంస్థలు పిల్లర్సు నిర్మాణానికి సిద్దంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు అలసత్వం వలన ఇంతవరకూ ఆరెండుచోట్ల పనులు ప్రారంభం కాలేదని జెఏసి సభ్యులు వాపోయారు. ఈ సందర్బంగా ఆర్‌డిఓ స్పందిస్తూ, ఇందులో ప్రభుత్వ అధికారల అలస్వతం ఏమిలేదని, మొన్నటి వరకూ ఎన్నికలకోడ్ అమలులో ఉంటం అనంతరం ఎలకక్షన్ ప్రకియ ప్రారంభ అవ్వటం తదితరకారణాలవల్ల సంభంతిత బూమిని అప్పగించలేక పోయామన్నారు.నిదుల సమస్య లేదని,ఇప్పటి వరకూ సంభంతిత రైతుల ఎకౌంట్స్ లోకి నష్టపరిహారం ఇచ్చేప్రక్రియ ప్రారంభమైదని అన్నారు.ఈసాంకేతిక సమస్యలన్నింటిని అధికమించి నెల రోజులలోపే రెండు ప్లాంట్‌ల దగ్గర పనులు ప్రారంభం అయ్యేలాగ తాడిన చర్యలు తీసుకుంటామని జెఏసి కార్యవర్గానికి హామీఇచ్చారు.

అదేవిధంగా భూసేకరణకు ఆటంకాలు కల్పిస్తూ,రైతులను ఒప్పించే బాధ్యతను కూడా మీరు చేపట్టాలని,ప్రభుత్వ అధికారులను ఏఏ విధంగా అడుగుచున్నారో,అదేవిధంగా భూసేకరణకు అటంకం కట్పిస్తున్న రైతులను కూడా మీరుఅడగాలని ఆర్డిఓ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి ఉద్యోగ సంఘ అధ్యక్షులు ఇళ్ళ సత్యనారాయణ, కో-కన్వినర్ మంత్రిప్రగడ వేణు గోపాల్, ముత్యాల సరత్‌బాబు, మడికి శ్రీరాములు, మద్దింశెట్టి రాంబాబు,ఆత్కూరి సరభరాజు, జంగా రాజేంద్రకుమార్, వీరిన గోపాలం, సలాది వెంకటసాయిరామ్,కరాటం ప్రవీణ్, అబ్బిరెడ్డి సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యం

## వైయస్ఆర్‌సీపీ బెదిరింపులకు భయపడేది లేదు - ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం : త్వరలో రానున్న మున్సిపాలిటీలు, పంచాయితీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక ఎన్నికలలో పెద్దాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధుల గెలుపే ప్రధాన లక్ష్యం. పోటీకి సిద్ధం కావాలని పెద్దాపురం శాసనసభ్యులు చినరాజప్ప అన్నారు. శనివారం ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, పెద్దాపురం నియోజకవర్గం నుండి ఎన్నికై, శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా పెద్దాపురం క్యాంపు కార్యాలయానికి వచ్చిన చినరాజప్ప విలేకర్లతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోరులో గెలుపు, ఓటమిలు సహజమని, తెలుగుదేశం పార్టీ గతంలో ఓటమి చెంది, తరువాత గెలుపు సాధించిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. పార్టీ ఓడినంతమాత్రాన పెద్దాపురంలో అధికార పార్టీ పెత్తనం ఎంత మాత్రం సహించనని, ప్రతి కార్యకర్తకు ఎల్లవేళల అండగా, అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ధైర్యంగా వుండి, ఐక్యమత్యంతో పార్టీని కాపాడడానికి కృషి చేయాలని, ఎవరికి వారు కావద్దని చినరాజప్ప కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీకి అపవాదు తేవద్దని, జంపు జిలానీలు, ఎవరైనా ఎన్న ఎడల ఇప్పుడే పార్టీని వదిలి వెళ్ళిపోవలసినదిగా చినరాజప్ప కార్యకర్తలను హెచ్చరించారు.

గత 5 సం॥లలో 600 కోట్లతో నియోజకవర్గం అంతా అభివృద్ధి చేశానని, ఇంకా 100 కోట్ల పనులకు అనుమతులు పొంది ఉన్నామని, ఆ పనులకు అధికార పార్టీ ఆటంకం పెట్టకుండా కార్యకర్తలు పోరాడాలని, కార్యకర్తలను కాపాడుకొనే బాధ్యత తనదేనని చినరాజప్ప ఉద్వేగంగా ప్రసంగించారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జె.కేటగిరి ఉన్నప్పటికి, విమానాశ్రయంలో



చెకింగ్‌లు చేయడం దురదృష్టకరమని చినరాజప్ప ఆవేదన వ్యక్తం చేశారు. 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు అని అవహేళన చేస్తున్నారని, ఏ పార్టీకి అయిన నాయకత్వం ప్రధానమని చినరాజప్ప అన్నారు.

కావున స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించే విధంగా కార్యకర్తలు నడుం బిగించి పార్టీని గెలిపించాలని చినరాజప్ప కోరారు. ఈ సమావేశంలో ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం పట్టణ పార్టీ అధ్యక్షుడు రంది సత్యనారాయణ, జెడ్పీటీసీ శివనాగరాజు, కమ్మెల సుబ్బారావు, అధిక సంఖ్యలో నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అవినీతి నిర్మూలనకు సమిష్టిగా పోరాడుదాం

అవగాహన కల్పించాలన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన జల్‌శక్తి మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు అవసరమైన సాయం చేస్తుందన్నారు. ఆదాయ పెంపుదల, ఉపాధి కల్పనలో ఎగుమతి రంగానిదే ముఖ్య పాత్ర అని, ఎగుమతి రంగాన్ని ప్రోత్సహించడంపై రాష్ట్రాలు దృష్టి సారించాలని సూచించారు. పారదర్శక పాలన వల్లే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందుతాయని మోదీ అన్నారు.

కేంద్రంలో భాజపా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నీతి ఆయోగ్ పాలకమండలి తొలి భేటీ ఇది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు. రైతు సమస్యలు, కరవు, దేశ రక్షణ, మావోయిస్టు ప్రాబల్యం, వర్షపునీటి సమర్థ వినియోగం, నిత్యావసర వస్తువుల చట్టంపై ప్రత్యేక దృష్టి సారించడంపై కీలకంగా చర్చిస్తున్నారు. ఈ భేటీకి తెలంగాణ, బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు దూరంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ పనుల్లో తీరిక లేకపోవడంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, అనారోగ్య కారణాల వల్ల పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ హాజరు కాలేకపోయారు. నిధులు కేటాయింపు అధికారంలేని నీతి ఆయోగ్ వల్ల ఉపయోగం లేదని మమత వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా, రాష్ట్ర సమస్యలను నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రస్తావించారు. అలాగే, బిహార్, ఒడిశాలు సైతం ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేసే అవకాశం ఉంది. రైతు సమస్యలు, పంట రుణాల అంశాలను కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేవనెత్తనున్నారు. గతంలో సీఎంలతో ఉప సంఘాలు వేసి కొన్ని అంశాలపై సూచనలను కోరిన నీతి ఆయోగ్.. ఈసారి కూడా ఆయా రాష్ట్రాల సీఎంలతో వేర్వేరు ఉపసంఘాలు వేసే అవకాశం ఉంది.

## మా పరిస్థితి ఇదీ.. ఆదుకోండి

ముఖ్యమంత్రుల ముందు ఉంచారు. రెవెన్యూ లోటు భర్తీ, ప్రత్యేక హోదా ఆవశ్యకతను వివరించారు. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ఆయన సమర్పించిన నివేదికలో ముఖ్యాంశాలివీ..

14వ ఆర్థిక సంఘం 2015- 20 మధ్య ఏపీ రెవెన్యూ లోటును రూ.22,113 కోట్లుగా అంచనా వేసింది. గత ఐదేళ్లలో తెలంగాణకు రూ.లక్షా 18వేల కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. వాస్తవానికి గత ఐదేళ్లలో ఏపీ రెవెన్యూ లోటు 66,362 కోట్లు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. 2015-16లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.14,414 కాగా.. ఏపీలో రూ.8,397 మాత్రమే. రాష్ట్ర విభజన సమయంలో హోదా ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. హోదా లభిస్తే రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక వసతులు సమకూరుతాయి. హైదరాబాద్ ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిన నగరం. రాష్ట్ర విభజన నాటికి ఏపీకి రూ.97 వేల కోట్లు అప్పులు ఉన్నాయి. 2018 -19 నాటికి ఏపీ అప్పులు రూ.2లక్షల 58వేల కోట్లకు చేరాయి. ఏడాదికి రూ.20వేల కోట్ల వడ్డీ, రూ.20వేల కోట్ల అసలు చెల్లించాల్సి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ లేదు. చేతివృత్తులు, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గిపోయాయి. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక యువత వలస వెళ్తోంది. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ప్రత్యేక హోదా ఇవ్వండి. హోదా ఇస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది అని జగన్ తన నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ అభిప్రాయాలు, డిమాండ్లను ప్రధాని ముందు ఉంచారు.

## ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

కుటుంబీకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మార్కెటింగ్ శాఖ మంత్రిగా మోపిదేవి వెంకటరమణ, ఇరిగేషన్ శాఖ మంత్రిగా అనిల్‌కుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం బొత్స మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని, ఈ ప్రభుత్వం నాది అని పేదలు భావించే రీతిలో పాలన ఉండబోతోందని అన్నారు. చెప్పింది చేస్తాం... చేసేదే చెప్తాం.. ఇదే జగన్ సర్కార్ విధామని బొత్స తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచామని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు గృహ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పేదలకు పక్కా గృహ నిర్మాణాలు... ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని, పట్టణ ప్రాంతాల్లో అనాదిగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. విభజన తర్వాత పసికందు లాంటి ఏపీని చంద్రబాబు చిక్కిశల్యం అయ్యేలా చేశారని ఆయన మండిపడ్డారు. ఇక చంద్రబాబును విమానాశ్రయంలో తనిఖీలు చేయడం అధికార విధుల్లో భాగమే అని, దేశంలో చాలామంది ప్రతిపక్ష నేతలు ఉన్నారన్నారు. వారిని కూడా తనిఖీలు చేస్తున్నారని, అలాంటిది చంద్రబాబు తనిఖీల వ్యవహారాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెక్యూరిటీని తొలగించారని, అదేమని అడిగితే మీకంత రక్షణ అవసరం లేదని అన్నారని బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ప్రత్యేక హోదాపైనే దృష్టిపెట్టండి

పనిచేయాలని ఎంపీలకు సూచించారు. శాఖల వారీగా సమస్యల పరిష్కారానికి ఎంపీల బృందం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. ఒక్కో బృందానికి కొన్ని శాఖలను అప్పగించనున్నారు. శాఖల నుంచి నిధుల విడుదలకు ఆయా బృందాలు పనిచేయాలని జగన్ సూచించారు. సమావేశం ముగిసిన తర్వాత హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ... ప్రధానంగా ప్రత్యేక హోదా అంశంపైనే దృష్టి పెడతామని చెప్పారు. భాజపాతో సత్సంబంధాలు కొనసాగుతాయని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## పాలసేకరణ ధర పెంపుతో లబ్ధి

శాఖలో అవినీతి జరిగిందన్న మంత్రి... ఈ ప్రభుత్వంలో దోపిడీ ఉండదని, ప్రతి టెండర్ జ్యూడిషియల్ కమిటీ ముందు ఉంచుతామని తెలిపారు.

## ఏపీ మంత్రి పుష్పశ్రీవాణికి తప్పిన ముప్పు

జిల్లా విజయనగరం విచ్చేయడంతో అభినందనలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు భోగాపురం మండలం రాజాపులోవ సమీపంలో జాతీయరహదారి పక్కన సభావేదిక ఏర్పాటు చేశారు. వేదికపైకి ముందుగానే కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. మంత్రితోపాటు మరికొందరు నాయకులు సభావేదికపై వెళుతుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అప్రమత్తమైన మంత్రి వెంటనే కిందకు దిగడంతో ప్రమాదం తప్పింది. ఈఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ పరిణామంతో వెంటనే మంత్రి తిరిగి విజయనగరం పయనమయ్యారు.

# సుపరిపాలనే ధ్యేయం కావాలి

### సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ శాఖదే కీలక బాధ్యత

### ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించి రెవెన్యూ గ్రామాలలో భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అంశాలపై అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని, జిల్లా అభివృద్ధికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు సాధించాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు.

శనివారం ఉదయం స్థానిక కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు.

మీ సేవా ద్వారా అందించే సేవలు లో భాగంగా మ్యూటేషన్లు, డీమ్స్ మ్యూటేషన్లు, అడంగళ్ కరక్షన్లు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, ఎఫ్ లైన్ పిటిషన్లు, పట్టా సబ్ డివిజన్, నాలా, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, 22 - ఎ స్టేట్ మెంట్లు, ఇళ్లపట్టాలు, లోన్ ఎలిజిబులిటీ కార్డులు, గ్రీవియెన్సు , పెండింగ్ ఎలియనేషన్స్, రెవెన్యూ కోర్టు కేసులు, రిట్ పిటిషన్లు, నోషనల్ ఖాతాలు, వెబ్ ల్యాండ్ ఆధార్ సీడింగ్, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అన్ సర్వడ్ , అన్ సెటిల్డ్ విలేజెస్ , సివిల్ సప్లాయిస్ తదితర అంశాలపై జాయింట్ కలక్టర్ జి.సృజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సుపరిపాలన అందించే దిశలో ప్రతి ఒక్క సర్వీసు డోర్ డెలివరీ ద్వారా అర్హులైన లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు.

కాబట్టి ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలన్ని ఎక్కువగా రెవెన్యూ శాఖ పరిధిలో ఉంటాయన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు తమ విధుల పట్ల అలసత్వం వహించకుండా లబ్దిదారులకు సకాలంలో సరకులు అందించేలా చర్యలుచేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో పాడేరు సబ్ కలక్టర్ వెంకటేశ్వర్, జెసి 2 యం వెంకటేశ్వరరావు, డిఆర్ ఒ ఆర్ గున్నయ్య,విశాఖపట్నం, నర్సీపట్నం, అనకాపల్లి ఆర్డీఓలు తేజ్ భరత్ , గోవిందరావు, సూర్యకళ, ఎడి సర్వే మనీషా త్రిపాఠి, యస్డి సిలు, తాహశీల్దార్లు, సర్వేయర్లు, కలక్టర్ కార్యాలయపు సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును అవమానించడం అమానుషం




డాబాగార్డెన్స్: తెదేపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాహనాన్ని భద్రతా సిబ్బంది విమానాశ్రయంలోనికి అనుమతించ లేదని, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి గన్నవరం విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబును భద్రతా సిబ్బంది సామాన్య ప్రయాణికుడి తరహాలో గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు తనిఖీలు నిర్వహించారని నిరసన వ్యక్తం చేస్తూ విశాఖ సిటీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద టిడిపి విశాఖ దక్షిణ నియోజకవర్గం, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామక ృష్ణ బాబు తదితర తెలుగుదేశం నాయకులు అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ' మాజీ సీఎం చంద్రబాబు నాయుడు వాహనాన్ని విమానాశ్రయంలోనికి అనుమతించలేదని, సామాన్య ప్రయాణికుడి తరహాలో చంద్రబాబుకు తనిఖీలు చేసి పంపారని,లాంజ్ నుంచి విమానం వరకు చంద్రబాబు ప్రయాణికుల బస్‌లోనే ప్రయాణించారని. వీఐపీ, జెడ్‌ప్లస్ భద్రతలో ఉన్నా చంద్రబాబుకు ప్రత్యేక వాహనం కేటాయించ లేదని. రాష్ట్రంలోనూ చంద్రబాబు కాన్వాయ్‌కి పైలెట్ క్లియరెన్స్ తొలగించారని, ఈ పరిణామాలపై తెదేపా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని తెలియజేశారు. ట్రాఫిక్‌లో చంద్ర బాబు వాహనం ఆగితే భద్రతపరంగా శ్రేయస్సు కాకపోయినా దీనికి భిన్నంగా వ్యవహరించారని వాపోయారు. గన్నవరం విమానాశ్రయంలో చంద్ర బాబుకు తనిఖీలు నిర్వహించి అవమానపరిచారని విమర్శించారు. చంద్రబాబును ఈ విధంగా అవమానించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 2014కు ముందు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడూ ఇలాంటి ఘటన ఎదురుకాలేదని కక్ష సాధింపులో భాగంగానే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు భద్రత పట్ల కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని, ఏదైనా జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు.

# కోస్టల్ రిసోర్స్ మేనేజ్మెంట్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు




విశాఖ సిటీ: యువత ఉద్యోగాన్వేషణలో ఎంతో విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని కాబట్టి కోస్టల్ రిసోర్స్ మేనేజ్మెంట్ విద్యను అభ్యసిస్తే నిరుద్యోగితను కొంతైనా తగ్గించవచ్చునని ఏసీయన్ మెరైన్ కన్సర్వేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ అప్పారావు పేర్కొన్నారు. శనివారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థకు యుయన్ ఓ గుర్తింపు ఉందన్నారు. కోస్టల్ రిసోర్స్ మేనేజ్మెంట్ అంశంలో డిగ్రీ ని కూడా అన్ని యూనివర్సిటీలు ప్రారంభిస్తే యువతకు ఎంతో లాభదాయకం అన్నారు. ప్రపంచ వాతావరణం పై అధ్యయనానికి తమ సంస్థ క ృషి చేస్తుందన్నారు. 1988లో సంస్థ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. వాతావరణం పై పరిశోధన ప్రక్రియలను తమ సంస్థ ద్వారా చేపడుతున్నామన్నారు. సమావేశంలో సైంటిస్ట్ కబీర్ మాట్లాడుతూ కోస్టల్ రిసోర్స్ మేనేజ్మెంట్ అంశాల్ని దేశవ్యాప్తంగా యువతకు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి డాక్టర్ అనుపమ గోస్, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మతల్లి ఉత్సవాలు



విశాఖ సిటీ :ప్రకాశరావు పేటలోని వెలసియున్న బంగారమ్మ గ్రామ దేవత అమ్మ వారి పండుగ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 18 వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల చివరి రోజు భారీ విద్యుత్ అలంకరణలు, అగ్నిగుండము, నేల వేషాలు, అష్టలక్ష్మి, కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజలందరూ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలను పొందాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. భానోజీ నగర్, ప్రకాష్ రావు పేట గ్రామ ప్రజలందరూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఊరేగింపును నిర్వహించారు. ఇందులో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రకాష్ రావు, పార్థసారథి, గణేష్, ధర్మ ,శ్రీను, రాము, సూర్య కిరణ్, కమల్ కిషోర్, గౌరీశంకర్, కిరణ్, హరీష్ కుమార్, మణికంఠ, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.


**జాతీయ బహుళ వికలాంగుల సాధికార సంస్థ (దివ్యాంగులు) (ఎన్ఐఇపిఎండి)**

- నాక్ ద్వారా గర్తింపు పొందినది- ఐఎస్ఓ 9001 : 2015-

(వికలాంగుల సాధికారత విభాగము (దివ్యాంగులు), సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

ఈస్టు కోస్టు రోడ్డు, మట్టుకాడు, కోవలం (పి.ఓ), చెన్నై - 603112 తమిళనాడు - భారతదేశం

ఫోన్: 044-27472104, 27472113, 27472423, 27472046, టోల్ ఫ్రీ ఎం. 18004250345

www.niepmd.tn.nic.in ఇ-మెయిల్: niepmd@gmail.com, niepmdhrd@gmail.com

**ప్రవేశ ప్రకటన - 2019-20**

| కోర్సు | చివరి తేది |
|---|---|
| సంరక్షణ కల్పన సర్టిఫికేట్ (ఎ లెవల్) (3 నెలలు) | 31.07.2019 బ్యాచ్-1 |
| సంరక్షణ కల్పన సర్టిఫికేట్ (బి లెవల్) (6 నెలలు) | 29.11.2019 బ్యాచ్-2 |
| సంరక్షణ కల్పన సర్టిఫికేట్ (సీనియర్) (10 నెలలు) | 15.07.2019 |
| బ్యాచిలర్స్ ఆఫ్ ఫిజియోథెరపీ (బిపిటి) (4 1/2 సంవత్సరాలు | రాష్ట్ర నియామక కమిటీ ద్వారా ప్రవేశము, తమిళనాడు ప్రభుత్వం (తేది తమిళనాడు ప్రభుత్వం ద్వారా ప్రకటించబడును) |
| బ్యాచిలర్స్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ (బిఓటి) (4 1/2 సంవత్సరాలు | |
| బిఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ - ( బహుళ వైకల్యము) ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్/చెవుడు నడ్డితనం (2 సంవత్సరాలు) | 15.07.2019 |
| ఎం.ఇ.డి ప్రత్యేక విద్య - ఆటిజం స్పెక్ట్రం డిజార్డర్ (2 సంవత్సరాలు) | |
| ఎం.ఇ.డి ప్రత్యేక విద్య - బహుళ వైకల్యములు (2 సంవత్సరాలు) | |

- అర్హత నిబంధనలు సూచనపలు, దరఖాస్తులు మరియు ప్రాస్పెక్టస్ కొరకు www.niepmd.tn.nic.in ను దర్శించండి.
- స్కాలర్ షిప్‌లు ఈశాన్య భారత విద్యార్థులకు లభించును. రం రం రంరం
- ఎస్‌సి/ఎసఎటి/పిహెచఎ స్కాలర్‌షిప్‌లు టిఎన్ ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పథకముల ద్వారా వర్తించును.

38118/11/0004/1920

సం/-
డైరక్టర్


# విద్యార్థిలోకానికి 'రాజు' ఆదర్శప్రాయుడు

## ఘనంగా సెంచూరియన్ వీసీ రాజు జన్మదిన వేడుకలు




డాబాగార్డెన్స్: సెంచూరియన్ వీసీ ప్రొఫెషర్ జి.ఎస్.ఎన్ రాజు 66వ జన్మదిన వేడుకలను శనివారం ఉదయం సీతమ్మధార పాపా హొంలో అనాథ పిల్లల మధ్యలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఏయూ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఈ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.అనంతరం పిల్లలకు అల్పాహారం అందించారు. ఏయూ విద్యార్థి నాయకులు సమయం హేమంతకుమార్ మాట్లాడుతూ విద్యార్థి లోకానికి జి.ఎస్.ఎన్. రాజు గొప్ప ఆదర్శమని చెప్పారు. ,ఆయన చిన్నతనం నుంచే క్రమశిక్షణతో విద్యానభ్యసిస్తూ మరో పక్క క్రీడా రంగంలోనూ రాణించారని తెలిపారు. బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్ లో ,కుస్తీలో ను ఆయన ప్రతిభ కనభరిచే వారని అన్నారు.అటు చదువులోను బాగా రాణించారని పేర్కొన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఎన్నో ఉత్తమ అవార్డులు పొంది అదే యూనివర్సిటీ లో ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ గా చేరారని చెప్పారు. ప్రస్తుత ఆయన సెంచూరియాన్ యూనివర్సిటీకి వీసీగా కొనసాగు తున్నారని తెలిపారు. ఆయన పుట్టిన రోజుని అనాధ పిల్లల మధ్యలో జరపడం ఆనందంగా వుందని చెప్పారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పెద్ద పదవులు పొందాలని తద్వారా విద్యార్థులకు ప్రజలకు యువతకు మరింత చేరువవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ విద్యార్థులకు తన ఆశీస్సులు ఎప్పుడూ వుంటాయని అన్నారు. అందరూ వ ృద్ధిలోకి రావాలని దీవించారు, పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేవారందరు అనాథ పిల్లలతో కలసి వేడుకలు జరుపుకోవాలని అప్పుడే అనాథ పిల్లలకు తమకు మన అనే వారు లేరని భావన పోతుందని, మానసిక ధైర్యం పొందుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో పాపా హొమ్ చైర్మన్ మాజీ ఎస్పీ సత్య నారాయణ,వి.ఎన్. మూర్తి, సలపాల తిరుపతి, రాజబాబు, గడుతుల గణేశ్, ముదిలి సంతోష్, ప్రొఫెసర్ సన్నీ, ప్రొఫెసర్ వి.వెంకట్, రాజ మహంతి శ్రీధర్, నిమ్మకాయల రామచంద్రరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే



నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్ శనివారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించు కోవడంతో పాటు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. దీంతో పాటు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.

ఆయనతో పాటు సతీమణి కళావతి కూడా ఉన్నారు.

# నేడు చక్కెర కర్మాగారం ఒప్పంద కార్మికుల సమావేశం

రావికమతం: గోవాడ చక్కెర కర్మాగారం సీనియర్ ఒప్పంద కార్మికుల సమావేశం ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు కర్మాగారం పరిధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు పతివాడ ధనుంజయ్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ ఒప్పంద కార్మికులుగా పని చేస్తున్న వారంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టాలి

యలమంచిలి రూరల్: వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్ర బిసి సంఘం కార్యదర్శి లాలం రజని అన్నారు.

యలమంచిలిలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ఎన్నికల్లో చేసిన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని పార్లమెంట్‌లో బిల్లు పెట్టి పాస్ చేయించాలని కోరారు.

జనాభా ప్రకారం బిసి మహిళలకు ఉప కోటా ఇవ్వాలని కోరారు. బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే ఆ బిల్లుకు సార్ధకత లేదన్నారు. రాజకీయ నాయకులు బిసి మహిళలకు జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడాలని సూచించారు.

# 16న కళాసంఘాల ప్రత్యక్ష ఎన్నికలు

విశాఖ సిటీ: గానం, సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, మిమిక్రీ, మ్యూజిక్ తదితర అంశాలకు చెందిన కళాసంఘాలతో పదేళ్ల క్రితం విశాఖలోని 350 సాంస్కృతిక సంస్థలతో ఆవిర్భవించిన విశాఖ కళా సంఘాల సంక్షేమ సంఘం (వికసం) పాలకవర్గానికి నేడు ప్రత్యక్షంగా ఎన్నికలు (ప్రజాస్వామ్య పద్ధతి) జరగనున్నాయి. కళాకారులుగాని, కళాసంస్థలు గాని రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా ప్రజలు స్వచ్ఛంధంగా ఓట్లు వేసి తమ నాయకుడిని ఎన్నుకునే గొప్ప అవకాశాన్ని ఈ ఎన్నికల ద్వారా కల్పిస్తున్నాము. 16వ తేదీన ఉదయం 11 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో జరగనున్న ఎన్నికల్లో అన్ని సంఘాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వైశాఖి డైరెక్టర్ చింతలపూడి చిట్టిబాబు ఎన్నికల ప్రధాన అధికారిగా, రిటైర్డ్ ఎడిసిపి మహమ్మద్ ఖాన్ ఎన్నికల అధికారిగాను సిబిఐ, సిఐడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎన్.రాజు పర్యవేక్షకులుగా ఎన్నికల నిర్వహణను చేపట్టనున్నారు.

# వరి విత్తనాల సరఫరా

రావికమతం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కొత్తకోట వారి ఆధ్వర్యంలో శనివారం రైతులకి ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి విత్తనాలను సరఫరా చేసే కార్యక్రమాన్ని సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గుమ్ముడిసత్యదేవ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు జనపరెడ్డిబాబు, వైసిపి నాయకులు గునాజీ, కొత్తకోట సహకార పరపతి సంఘం సిఈవో గుర్రాల రఘు, కొత్తకోట సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు పాల్గొన్నారు.

# ఐటిడిఎ చొరవతో శాశ్వత వాణిజ్య షెడ్లు నిర్మించాలి

## ఆదివాసీ కాఫీ వ్యాపారస్తులు

అనంతగిరి : మండలం లో గల అనంతగిరి,ఎగువశోబ, పంచాయితీకి చెందిన బిసుపురం,డి బిసుపురం బారోజోల గ్రామాల కాఫీ రైతులు మరి కొంతమంది అవే గ్రామానికి చెందిన ఆదివాసులు ప్రముఖ పర్యాటక కేంద్రమైన నిత్యము రద్దీగా పర్యాటకులు 'యు'పెయింట్ మరియు కాఫీ తోటలో లభ్యమౌతున్న నేచురల్ కాఫీ రుచి చూపిస్తున్న కాఫీ వ్యాపారస్తులు అయిన మాకు శాశ్వతంగా ఐటీడీఏ ,అటవీశాఖ సంయుక్తముగ శాశ్వత వాణిజ్య సముదాయాన్ని యు పాయింట్ వద్ద మరియు కాఫీ పాయింట్ వద్ద నిర్మించి యువ్వాలని కాఫీవ్యాపారస్థులు కోరుచున్నాను అయితే గత 14సంవత్సరాల కాలంనుండి ఇదే వ్యాపారం చేసుకొని జీవిస్తున్నామని మాకు వేరే పని లేదని అన్ని కాలంలో వ్యాపారం చేస్తూఉంటామని వచ్చిన పర్యటికులు ఇక్కడ కాఫీ కు డిమాండ్ ఉందని అయితే పర్యాటికులకు ఇక్కడ సరిఅయిన సౌకర్యాలు లేకపోవడం ఎండాకాలం వానాకాలం లో ఇబ్బందులు పడుచున్నారని పర్యటికులు ఆగకుండా అరకు వెళ్లి పోతున్నారని అలాగే వ్యాపారం చేసుకోవడానికి శాశ్వత వ్యాపార సముదాయం లేకపోవడంతో వానకాలంలో తడిసముద్దావుతున్నామని మేము వేసుకున్న తాత్కాలిక షెడ్లు గాలి,వర్షం తో కొట్టుకు పోతుందని వ్యాపారానికి చాలా ఇబ్బంది కలుగుతుందని ఈ వ్యాపారం లేకపోతే ఆర్థిక ఇబ్బందులు లో పడతామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐటిడిఎ స్పందించి శాశ్వతంగా ఇక్కడ వాణిజ్య సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలని గిరిజనులు కోరుచున్నారు



# ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో మున్సిపల్ కమిషనర్ సింహాచలం స్పందించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు అదనపు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు.

తాగునీటితో పాటు వాడుకనీటిని అందిస్తున్నారు. దీంతో ప్రజల కష్టాలు కాస్త తీరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ట్యాంకర్లను వార్డుల్లో తిప్పి ప్రజల దాహం తీరుస్తున్నారు. నీటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని కమిషనర్ వివరించారు.

ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# కొండగెడ్డకు రక్షణ గోడ నిర్మించాలి

నాతవరం : నాతవరం మధ్యలో ఉన్న కొండగెడ్డకు రక్షణ గోడ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ గెడ్డకు పూర్తి స్థాయిలో రక్షణ గోడ లేకపోవడం వల్ల రెండు వైపులా కోతకు గురవ్వడంతో గెడ్డకు రెండు వైపులా ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ కొండగెడ్డకు రక్షణ గోడ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యాసామగ్రి వితరణ

రోలుగుంట : మండలంలోని కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు అప్పన రాంబాబు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు సామగ్రి వితరణగా ఇచ్చారు. మండలంలోని కుసర్లపూడి, జానకిరాంపురం గ్రామాల్లో ఒకటో తరగతిలో నూతనంగా చేరిన సుమారు 30 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యర్రయమ్మ, నాయుడుబాబు, నాగవెంకటరమణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది పేకాయరాయుళ్లు అరెస్టులు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి శివాలయం వద్ద పేకాట శిబిరంపై నర్సీపట్నం టౌన్ సిఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో శనివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడులో ఎనిమిది మందిని అరెస్టు చేసి సుమారు లక్ష రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

# విలాసవంతమైన గదులు, అత్యాధునిక సౌకర్యాలు

## మాల్యా, నీరవ్ మోదీల కోసం జైలు గదులు సిద్ధం



ముంబయి: బ్యాంకులకు రూ. వేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాల్లో చక్కర్లు కొడుతున్న ఆర్థిక నేరస్థులు మాల్యా, నీరవ్ మోదీల కోసం జైలు గదులు సిద్ధం అయ్యాయి. ముంబయిలోని లోయర్ పారెల్ పరిథిలోని జేఆర్ బోరీచా మార్గంలో ఈ జైలు ఉంది. దీనిపేరు ఆర్థర్ రోడ్ జైలు. బుధవారం నీరవ్ మోదీకి సంబంధించిన బెయిల్ పిటిషన్‌ను యూకే కోర్టు కొట్టివేసింది. ఇలా బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవ్వడం ఇది నాలుగో సారి. దీంతో ముంబయి పోలీసులు జైలు గదిని సిద్ధం చేస్తున్నారు. సెల్‌లో సీసీ కెమెరాలు కూడా అమర్చారు. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. కేవలం వీరి కదలికలు గుర్తిండచానికే కాకుండా కోర్టు ఎప్పుడైనా వీరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడదలిస్తే అందుకు ఉపయోగంగా ఉంటాయని వీటిని అమర్చారు. ఇక విజయ్ మాల్యా కేసు కూడా జులైలో విచారణకు రానుంది. ఇతడికి కూడా శిక్ష పడే అవకాశం ఉండటంతో ఇద్దరినీ ఒకే సెల్‌లో ఉంచుతారని సమాచారం. సాధారణంగా అక్కడి జైల్లో ముగ్గురు ఖైదీలను ఉంచుతారు.

# విజయభాను సంపాదకీయం

## భారత్-షాంఘై ఒప్పందం అమోఘం

అమెరికా పేరును బహిరంగంగా ప్రస్తావించనప్పటికీ, ప్రపంచ వాణిజ్యసంస్థ నిబంధనలకు భంగం కలిగించే ఏకపక్ష రక్షిత విధానాలను బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ నిరసించగలిగింది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం గురు, శుక్రవారాలలో కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్ నగరంలో జరిగింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో సంక్షుభిత ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నదనీ, ఆర్థిక ప్రపంచీకరణకు ఏకపక్ష రక్షిత విధానాల వల్ల ఆటంకం ఏర్పడుతున్నదనీ, ప్రపంచ వాణిజ్యానికి ఇతర సవాళ్ళు కూడా ఏర్పడ్డాయని షాంఘై సహకార సంస్థ ఆందోళన వెలిబుచ్చింది. రాజకీయ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక సాంస్కృతిక, మానవతారంగాలలో సహకారాన్ని పెంచుకోవాలని ఎస్సీవో సభ్యదేశాలు బిష్కెక్ ప్రకటనలో పేర్కొన్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణమైన బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయాలని కూడా ఎస్సీవో దేశాలు తీర్మానించాయి. ఏకపక్షంగా క్షిపణి రక్షక వ్యవస్థలను నిర్మించుకోవడం అంతర్జాతీయ భద్రతకు భంగకరమనీ, అది ఇప్పుడున్న ప్రపంచ పరిస్థితిని (సమతుల్యాన్ని) అస్థిరపరుస్తుందని కూడా షాంఘై సహకార సంస్థ తమ ప్రకటనలో ఆందోళన వెలిబుచ్చడం విశేషం. ఇదికూడా అమెరికాకు వ్యతిరేకంగా చేసిన ప్రకటనే. గతంలో వ్యూహాత్మక ఆయుధ తగ్గింపు ఒప్పందాలను సోవియెట్ యూనియన్ అమెరికాతో కుదుర్చుకున్నది. కానీ అమెరికా ఇప్పుడు (అంతర్జాతీయ క్షిపణి వ్యవస్థ) ను నెలకొల్ప యత్నిస్తున్న నేపథ్యంలో రష్యా ఆందోళన చెందుతున్నది. రష్యా, చైనా తమ వాదనను ఈ బిష్కెక్ ప్రకటన ద్వారా వినిపించగలిగాయి. షాంఘై సహకార సంస్థ స్వభావరీత్యా అమెరికాకు వ్యతిరేకమైనది. చైనా, రష్యా దేశాల మాట చెల్లుబాటవుతుంది. చైనా మొదట కజఖ్‌స్థాన్, కిర్గిజ్‌స్థాన్, తజికిస్థాన్, రష్యా దేశాలను కూడగట్టి ఈ కూటమిని ఏర్పాటుచేసింది. ఆ తర్వాత ఉజ్బెకిస్థాన్ చేరింది. ఇటీవలికాలంలో భారత్ పాకిస్థా న్ చేరడంతో సభ్యదేశాల సంఖ్య ఎనిమిదికి విస్తరించింది. తూర్పు కూటమిగా గుర్తింపు పొంది న ఎస్సీవో అమెరికా ప్రాబల్యాన్ని తట్టుకోవడానికి కృషిచేయడం సహజం. ఇటీవలికాలంలో అమెరికా చైనాతో వాణిజ్య యుద్ధానికి దిగింది. మరోవైపు రష్యాపై ఆంక్షలు విధించింది. ఈ పరిణామాలు రష్యా, చైనా దేశాలను మరింత దగ్గర గా చేసిన నేపథ్యంలో బిష్కెక్ సమావేశం జరిగిం ది. చైనా బెల్ట్ అండ్ రోడ్ (బీఆర్ఐ) ప్రాజెక్టును భారత్ వ్యతిరేకిస్తున్నది. కానీ ఎస్సీవోలోని మిగ తా ఏడు దేశాలు బీఆర్ఐకి అనుకూలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మిగతా ఏడు దేశాల పేర్లు ప్రస్తావిస్తూ, బీఆర్ఐకి మద్దతు తెలుపుతున్నాయ ని బిష్కెక్ ప్రకటన పేర్కొంది. ప్రధాని మోదీ కూడా తన ప్రసంగంలో అమెరికా పేరు ప్రస్తావించకుండానే, ఆ దేశ ఏకపక్ష వాణిజ్య విధానాలను విమర్శించారు. నిబంధనల ప్రాతిపదికగా, పారదర్శకంగా, వివక్షలేని, బహిరంగ, అందరిని కలుపుకపోయే, ప్రపంచ వాణిజ్య సంస్థ కేంద్రంగా సాగే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థ ఉండాలని, అది ప్రతి దేశ- ప్రత్యేకించి వర్ధమాన దేశాల -ప్రయోజనాలను కాపాడాలని మోదీ స్పష్టంగా చెప్పారు. భారత్ విదేశాంగ విధానాన్ని పాకిస్థాన్ కేంద్రంగా కుదించి చూడటం సరికాదు. బిష్కెక్ సమావేశంలో ప్రధాని మోదీ పాకిస్థాన్ అధినేత ఇమ్రా న్‌ఖాన్‌తో దూరంగా ఉన్నమాట నిజమే. పాకిస్థాన్‌ను దృష్టిలో పెట్టుకునే, ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. బిష్కెక్ ప్రకటనలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలనే అంశం చోటు చేసుకోవడానికి భారత్ చొరవ కారణమై ఉంటుంది. కానీ బిష్కెక్ సమావేశంలో భారత్ వ్యూహం అంతకన్నా విస్తృతమైనది. బహుళ ప్రయోజనాలతో కూడుకున్నది. మోదీ బిష్కెక్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సౌహార్ద్రపూర్వకంగా చర్చలు జరిపారు. భారత విదేశాంగ విధానం ఇటీవలి కాలంలో అమెరికాకు అనుకూలంగా మారినప్పటికీ, భౌగోళిక-రాజకీయ వాస్తవికతలు, వాణిజ్య ప్రయోజనాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. వాణిజ్య రంగంలోనూ చైనా, రష్యా స్థాయిలో కాకున్నా భారత్ అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. చైనా రష్యాలకు దూరంగా ఉంటే అమెరికా భారత్‌ను పూర్తి ఉపగ్రహంగా మార్చుకుంటుంది. అందువల్ల అంతర్జాతీయ సంబంధాలలో సమతుల్యాన్ని సాధించేందుకు వ్యూహాత్మకంగా భారత్ షాంఘై కూటమిని ఉపయోగించుకుంటున్నది. దీనికితోడు మధ్య ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను పటిష్ట పరుచుకోవడానికి షాంఘై కూటమి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భౌగోళిక రాజకీయాల రీత్యా భారత్‌కు చైనాతో వైరుధ్యం ఉన్నది. కానీ వాణిజ్యరంగంలో ఎదుగుతున్న ఆర్థికవ్యవస్థగా భారత్‌కు, చైనాకు సారూప్యం ఉన్నది. జీ7 దేశాల ఆధిపత్యాన్ని ప్రత్యేకించి అమెరికా పెత్తనాన్ని ఎదుర్కొనడానికి పలు వేదికలపై వర్ధమాన దేశాలతో కలిసికట్టుగా వ్యవహరిస్తున్నది.

# రాజకీయ దురుద్ధేశ్యంతోనే..అసత్య ఆరోపణలు




విశాఖపట్నం : రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగాను.. ఎదుగుదలను చూసి..కక్ష సాధిం పులు బంగారం వర్తక సంక్షేమ సంఘానికి.. స్వంత కార్యాలయం అందించాలనుకోవడం తప్పా 12 ఏళ్లు అధ్యక్షుడుగా..నిజాయితీగా పని చేశాను.. వర్తకులను తప్పుదారి పట్టించడం సరికాదు.

ప్రచారం కోసమే..ఆందోళనలు కార్యా లయం కోసం.. లక్ష రూపాయలు ఇచ్చాను.. రాజకీయ దురుద్దేశ్యం తోనే.. తనపైనా, మాజీ కారొరేటర్ బోధలపాటి ఉమా మహేశ్వరరావు పైనా అసత్య ఆరోపణలు చేస్తు న్నారని..ప్రముఖ సంఘ సేవకులు, టీడీపీ నాయకులు గోడి నర్సింహాచారి అన్నారు. అంతెంచెలుగా రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగానని, అది చూసి ఓర్వలేకే..మారోజు శ్రీనివాసరావు అనేక ఏళ్లుగా.. కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు. గతంలో కూడా పలుమార్లు తనపై బురదజల్లే కార్యక్రమాలు చేశాడని గుర్తు చేశారు. ఎన్నో తప్పుడు ఆరోపణలు చేశాడన్నారు. కానీ అందులో ఒక్కటీ నిరూపితం కాలేదన్నారు. బంగారం, వెండి వర్తకుల సంఘం అధ్యక్షుడుగా నిజాయితీగా పని చేశానన్నారు. అన్నీ లావాదేవీలపారదర్శకంగా సభ్యులు అంగీకారంతోనే నిర్వహించడం జరిగిందన్నారు. నిజాయితీగా పని చేసినందునే 12 సంవత్సరాల పాటు ఏకధాటిగా ఏక గ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికున్నా రవి గుర్తు చేశారు. సంఘానికి స్వంత కార్యాలయం లేకపోవడం ఎంతో బాధకలిగిం చందన్నారు. 23 మంది సభ్యులు కలిసి విధి సమకూర్చామన్నారు. అందులో మొదట నేనే లక్ష రూపాయలు సంఘానికి అందిం చానని గుర్తు చేశారు. మారోజు శ్రీనివాస్ ఆరోపణలను ఖండిస్తు న్నట్లు ప్రకటించారు. 2013లో కొత్తరోడ్డు, కేవీపీ రెసి డెన్సీలో..సంఘ కార్యాలయా నీ అప్పటి ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, నగర పోలీస్ కమిషనర్ శశిధరరెడ్డి ప్రారంభించారన్నారు. అదే భవనంలో ఐదో అంతస్తులో సమా వేశాల కోసం హాలును ౨౨ సంవ త్సరాలు పాటూ లీజుకు తీసుకోవడం జరిగిందన్నారు. సంఘ సభ్యులందరి సమక్షంలోనే ప్రారం భోత్సవం జరిగిం దన్నారు. కార్యాలయంలో 24 సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఇంత పారదర్శకంగా జరిగితే.. కార్యాలయానీ మేము అమ్మేసు కున్నామని, విధులు స్వాహా చేశామని ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. సంఘ సభ్యులను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రచారం కోసం.. రాజకీయ లబ్ధి కోసం రోడపై ఆందోళనలు చేయడం వంటి పిల్ల చేష్టలు విడిచిపెట్టాలని హితవు పలికారు. రాజకీయాల్లో రాణించాలంటే..ప్రజలకు సేవ చేసి ముందుకు వెళ్లాలన్నారు. అంతేగానీ ఇలాంటి చిల్లర ప్రచారాల కోసం ఎగబాకడం మంచిదికాదని హితవు పలికారు. కక్ష సాధింపు చర్యలు విడనాడి సంఘ అభివృద్ధికీ, సభ్యులు సంక్షేమం కోసం శ్రమించాలని కోరారు. మారోజు శ్రీనివాస్పై గత ఏడాదే..నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. హత్యాయత్నం ప్రయత్నాలు చేస్తున్నారని గమనించి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పోలీసు విచారణ ఎదుర్కొన్న వ్యక్తి సంఘంలో గౌరవంగా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఉన్న తనపై కక్ష సాధింపులకు దిగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘానికి చెందిన ఒక్క పైసా కూడా వాస్వంతానికి వాడుకోలేదని స్పష్టం చేశారు. సంఘం కోసం స్వంతడబులే ఖర్చు చేశానని, ఇది సభ్యులందరికీ తెలిసిన విషమేనన్నారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర స్థాయి నాయకులిపై బురద జల్లి పైకి రావాలనుకోవడం సరికాదని హితువు పలికారు.

# శ్రీరంగం శ్రీనివాసరావు 36వ వర్ధంతి

భీమునిపట్నం : ఆంధ్ర సాహితీ వేత్త, తెలుగు కావ్య రచనా పరుడు శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ ) గారి 36వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడమైనది. ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి పండిట్ నెహ్రూ పాఠశాల ప్రధానో పాధ్యాయులు దత్తి ఈశ్వరావు ముఖ్య అతిధిగా హాజరుకాగా, విశిష్ట అతిధిగా ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవ అధ్యక్షులు భీమిలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజులు హాజరు అయ్యారు. గంటా నూకరాజు, దత్తి ఈశ్వరావు సంయు క్తంగా శ్రీ శ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు గారు మాట్లా డుతూ శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ ) 30 ఏప్రిల్ ' 1910వ సంవత్సరంలో విశాఖపట్నం లో జన్మించారని, జూన్ 15' 1983వ సంవత్సరంలో నిర్యాణం చెందారని గుర్తు చేసారు. శ్రీ శ్రీ జీవించిన ఈ మధ్యకాలంలో సమా జాన్ని చైతన్య పరిచే కావ్యాలు, స్వాతంత్ర్య స్ఫూర్తి కలిగించే రచనలతో పాటు మరెన్నో గ్రంధాలు రచించి ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశాయని, శ్రీ శ్రీ రచించిన గ్రంధాల్లో అతి ముఖ్యమైనవి మహాప్రస్థానం , జగన్నాధ రథచక్రాలు చాలా ప్రాచుణ్యం చెందాయని గంటా నూకరాజు తెలియజేసారు. శ్రీ శ్రీ రచించిన కావ్యాలు తెలుగు భాషలో ఉన్నప్పటికీ వాటికుండే ప్రావీణ్యతను బట్టి ఆంగ్లంలోకి తర్జుమా చేయడం ద్వారా తెలుగు ప్రాంతంలోనే కాకుండా యావత్తు ప్రపంచ మంతటా రచనా పాఠకుల అభిమానాన్ని పొందే ఏకైక కవిగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి మన తెలుగువాడైనందుకు ముఖ్యంగా మన విశాఖపట్నం జిల్లాలో జన్మించినందుకు మనం చాలా అదృష్టవంతులమని తెలిపారు. అలాగే శ్రీ శ్రీ పత్రికా రంగంలో ఉండి పత్రికా సంపాదకునిగా ఎన్నో సేవాలం దించారు. ఈయన స్ఫూర్తి నేటి యువతరానికి చాలా ఆదర్శవంతమని ప్రతీ విద్యావంతుని దగ్గర తప్పకుండా ఈయన యొక్క రచనలు ఉండాలని వాటిని పఠనం చేసి మిగిలిన వారికి తెలియజేయాలని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమి మండలి విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో మాల్‌ను ప్రారంభించిన స్వరూపానంద సరస్వతి



విజయవాడ: నగరంలోని కానూరులో ఇటీవల నిర్మించిన పవన్ వన్‌మాల్ సినీపోలిస్ శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానంద సరస్వతి మాల్‌లోని సినిమా థియేటర్‌ను ప్రారంభించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి కొడాలి నాని, మైలవరం వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, కృష్ణాజిల్లా జెడ్పీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధతో కలిసి స్వరూపానంద ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వరూపానంద సరస్వతి మాల్‌లో పర్యటించారు. అంతకుముందు థియేటర్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన యాగంలో స్వరూపానంద, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమయం కవి

## 'మనోభావాలు'

అన్నా... ఓరన్నా... తోటన్నా!
ఒకే ఇంటి అల్లులం... తోటల్లులం
నేను ప్రేమించేదాణ్ణే నివ్వు పెండ్లావురన్నా!
నా పెళ్లం కంటే నీ పెళ్లం అందగత్తే!
తెలివైన దాయి అని సంజాయిస్తావు
దాణ్ణి దాచిపెట్టారు... దీణ్ణి చూపించారంటావు.
ఇదేం మనోభావంరన్నా! ॥అన్నా॥
అపర్థాలకు చోటివ్వక
అనర్థాలకు తావివ్వక
సోదర భావంతో బ్రతకాలన్నా
మంచి మనసుతో మెలగాలన్నా!
అనుకున్నవన్నీ జరిగిపోవురన్నా!
అగాధాలకు పాలవ్వక
విద్వాంస చర్యలకు లోనవ్వక
మార్చుకుంటే మారేదికాదు
మన వివాహ బంధం
ఎంగలి కూడుకు ఆశపడక
మనకు కొన్ని కట్టుబాట్లు ఉన్నాయన్నా! ॥అన్నా॥
అనుమానాల పిచ్చి వదలి
రూపానికి-గుణానికి సుగుణం అదేయని
ప్రేమన్నది మనసుకని
ఎటుపోకుండా చూసుకోరన్నా
నీవెనువెంట తిరిగెటట్లు మనుగడను నీ సతీమణిని
మలుపుకోరన్నా! ॥అన్నా॥
వదిననేకా... తల్లిగాన్
మరదలనేకా!... కూతురుగాన్
చూసుకోవాలన్నా!
పరస్త్రీ పాముపడగపై సెలగాటమని
ఈ మంచి భావాలే - మానవాళికి శ్రేయస్కరమురన్నా ॥అన్నా॥


... కవితా రచన
యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : చతుర్ధశి ; ప.1.54; అనూరాధ ఉ.10.30; సా.వ.4.11ల 5.48.

ఆదివారం 16-06 -2019

**మేషం** : వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. **మిథునం** : ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగా నైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి. **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది.



# ఆత్మ సాక్షాత్కారం...

# సంకీర్తన

కర్మమార్గంలో-ఏదో ఒక కర్మయందు మనసును లగ్నం చెయ్యడంవల్ల మనసు నిలిచిపోతుంది. భక్తిమార్గంలో మనసుని సర్వదా ఇష్టదైవం మీదికి పోనిచ్చి, ఆ ప్రార్థన పూజ సేవలలో మనసుని వుంచడంవల్ల కొంతకాలానికి ఆ మూర్తియందే లగ్నమై నిలబడిపోతుంది. అన్ని మార్గాలలో భక్తి మార్గం సులభం. నీ ఇష్టదైవం పటంగాని, విగ్రహంగాని, నీ మనసులో తీరికైనప్పుడల్లా ధ్యానించుకో- దానివల్ల నీ మనసు నిలబడిపోతుందికర్మ చేయడంలో మనం స్వతంత్రులం. కాని, కర్మఫలాన్ని అనుభవించడంలో అస్వతంత్రులం. దీన్నిబట్టి కర్మఫలాలు ఇచ్చేవాడు ఒకడున్నాడని తెలుస్తుంది. అతనికే పరమాత్మ అని పేరు.ఎవరు ఈ మానవ జన్మతో పాటు, సమస్త శక్తుల్ని మనకు ప్రసాదిస్తున్నారో, ఎవరిని ఈ విశ్వమంతా ఎల్లవేళల ఉపాసిస్తుందో, ఎవరి ఆజ్ఞను సమస్త దేవతలు శిరసా వహిస్తున్నారో, ఎవరిని ఆశ్రయిస్తే మోక్షం లభిస్తుందో, ఎవరిని ఆశ్రయించకపోతే మళ్లీమళ్లీ జన్మలెత్తవలసి వస్తుందో- అట్టి దేవుణ్నే మొక్కాలని వేదం చెబుతుంది.

**ఉపనిషత్తులు ఏం చెబుతున్నాయి**


అసత్యాన్ని విడిచిపెట్టి సత్యాన్ని... చీకటిని విడిచిపెట్టి ప్రకాశాన్ని... మృత్యువును విడిచిపెట్టి అమృతాన్ని చేరుకోవాలని ఉపనిషత్తులు ప్రబోధి. స్తున్నాయి

**'సత్', 'జ్యోతి', 'అమృత'** శబ్దాలు పరమాత్మకే వర్తిస్తాయి. ప్రపంచం అసత్తు. అనగా సత్యం కానిది. పరమాత్మ సత్యం. కనుక అతడు సత్య స్వరూపుడు. అజ్ఞానమే చీకటి. పరమాత్మ పూర్ణ జ్ఞానం కలిగినవాడు. అతని జ్ఞానమనే వెలుగులో మన అజ్ఞానమనే చీకటి పటాపంచలమవుతుంది. కనుక పరమాత్మ 'చిత్' స్వరూపుడు. మనం మర్త్యులం. అనగా మృఎత్యు ముఖంలో ఉన్నవారం. ఎప్పుడేమవుతుందో తెలియదు. ఇలాంటి మృత్యువు నుంచి మనం బయటపడాలి. కనుక అమృత సిద్ధి పొందాలి. అమృతం అంటే శాశ్వతానందం. అది పరమాత్మలోనే ఉంది. కనుకనే ఆయన ఆనందస్వరూపుడు. అందుకే మనం ఎల్లవేళలా సచ్చిదానంద స్వరూపుడైన పరమాత్మనే ధ్యానించాలి. కనిపించే ఈ స్థూల ప్రపంచానికి మూల కారణమైన ప్రకృతి కూడా సత్ పదార్థమేకాని, అది జ్ఞానరహితమైనది. అనగా దానికి తెలివిలేదు. కనుక పరమాత్మకు బదులుగా ఈ జడ ప్రకృతిని ఎవరు ధ్యానిస్తారో వారు దుఃఖ రూపమైన అంధకారంలో పడిపోతారని వేదం చెబుతుంది. సర్వజ్ఞుడైన పరమాత్మ జడప్రకృతి కంటే భిన్నమైనవాడు. ప్రకృతి కారణంగా కలిగిన విశ్వానికి ఆకారం ఉంది. కాని అతనికి లేదు.

పరమాత్మ సర్వాంతర్యామి కనుక అతనిని పిలువలేం. సర్వాధారుడు కనుక అతనికెలాంటి ఆసనం ఇవ్వజాలం. ఎల్లప్పుడూ పవిత్రంగా ఉంటాడు కనుక అర్ఘ్య పాద్యాదులు సమర్పించలేమని శంకర భగవత్పాదులు 'పరాపూజా' అనే గ్రంథంలో శ్లోక రూపేణా రాశారు. జడానికి బదులు జ్ఞానాన్ని ఆశ్రయిం చడం వల్లనే ముక్తి లభిస్తుందని సాంఖ్య దర్శనం చెబుతుంది.ఈ దర్శనంలోనే ధ్యానమంటే ఏమిటో స్పష్టంగా ఉంది.విషయరహితమైన మనస్సుకే ధ్యానం అని పేరు. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే అయిదూ విషయాలు. వీటి నుంచి మనస్సు పూర్తిగా వెదొలగినప్పుడే ధ్యానానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆత్మ మనస్సు నుంచి కూడా విడివడి పరమాత్మ ధ్యానంలో మునిగిపోవాలి.

**ఈశ్వర సాక్షాత్కారం**

మనం ఎవరిని లక్ష్యంగా చేసుకొని ధ్యానిస్తున్నామో, ఆ పరమాత్మకు సంబంధించిన జ్ఞానమే ప్రవాహరూపంలో ఉండాలి. పరమాత్మ సర్వ వ్యాపకుడైనప్పటికీ కేవలం మన హృదయంలో ఉన్న ఆత్మలోనే ఆయన దర్శనమివ్వగలడు. దీన్నే ఈశ్వర సాక్షాత్కారమని మన పెద్దలు చెప్పినారు. పరమాత్మ జడపదార్థం కాడు కనుక కనిపించడు. కాని, మన అనుభవంలోకి వస్తాడు. ఇదే ఈశ్వర సాక్షాత్కారం. ఆత్మ పవిత్రంగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది. అందుకు మనం చేయవలసిందల్లా ఆత్మకు పాపపంకిలాన్ని అంటకుండా జాగ్రత్తపడటమే. నీటిమీద చెత్తాచెదారం ఉంటే చంద్రుణ్ని ఎలా చూడలేమో, అలాగే ఆత్మకు పాపం అంటుకుంటే పరమాత్మను కూడా అనుభవంలోకి తెచ్చుకోలేం. ---సమాప్తం----



## కెసిసి సుజల్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ



విశాఖపట్నం : 11 వార్డు లే బియస్ లేఅవుట్ లో, కెకెసి సుజల్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు.

## 12 వార్డులో రాజన్న బడిబాట




విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 12 వార్డు,లలితా నగర్, అక్కయ్యపాలెం,జ్ఞాననికేతన్ హై స్కూల్ లో రాజన్న బడిబాట కార్యక్రమం జరిగింది ఈ కార్యమనికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి స్కూలుకు క్రమం తప్పకుండా వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగులుగా చూడాలన్నదే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యమని అందుకే అమ్మవడి పథకం ద్వారా ప్రతీ కుటంబానికి సంవత్సరానికి 15000 అంద జేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతు సత్యనారాయణ,12 వార్డు అధ్యక్షులు ముత్యం సూర్యారావు,ముత్యం సుధ,సింగంపల్లి దేముడు,నవాబ్,రవిబాబు,అమ్మాజీ,తదితరులు పాల్గొన్నారు.

## క్రైట్స్ కళాశాల క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగాలు



అచ్యుతాపురం : స్థానిక క్రైట్స్ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యా భివృద్ధి సంస్థ అధ్వర్యంలో నిర్వహిం చిన క్యాంపస్ సెలక్షన్ లో 142 మంది ఎంపికైనట్లు కళాశాల కరస్పాం డెంట్ చిరంజీవి తెలిపారు . ఈ క్యాంపస్ సెలక్షన్ లో 8 కంపెనీలకు సంబందిం చిన ప్రతి నిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ చాముండేశ్వరరావు ,కళాశాల యజమాన్యం అప్పలనాయుడు తది తరులు పాల్గొన్నారు .

# అవినీతి రహిత పాలన...మా లక్ష్యం

### ఉపముఖ్యమంత్రి, గిరిజన శాఖామాత్యులు పాముల పుష్పశ్రీవాణి



విజయనగరం : రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించాలన్న ముఖ్య ద్దేశ్యంతోనే జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు అవుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖామాత్యులు పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం జిల్లాకు ప్రథమంగా విచ్చేసిన ఆమె స్థానిక జెడ్పీ గెస్ట్‌హౌస్‌లో విలేఖరులతో మాట్లాడారు.అవినీతి ఎక్కడ జరిగినా ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. టెండర్లులో జరుగుతున్న అవినీతిని రూపుమాపేందుకు రివర్స్ టెండరింగ్ ద్వారా అంచనాలు రూపొందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

అవినీతి ఫిర్యాదులపై ఒకటోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవరత్నాల హామీలను వందశాతం అమలుచేసే దిశలో పనిచేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 15 నుండి రైతుభరోసా పథకాన్ని అమలుచుస్తున్నాదని, అర్హులైన ప్రతిరైతుకు 12,500 రూ.లు.ఆర్థిక సహాయం అందించడంతోపాటు ప్రతిరైతుకు ఉచితంగా బోరు తవ్వించడం జరుగుతుందని అన్నారు. దీనికోసం ప్రతి నియోజకవర్గంలో బోరుతవ్వే యంత్రాలు కేటాయిస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాల ఫలితాలు నేరుగా లబ్ధిదారుల ఇళ్ళకే నేరుగా అందించే ఇవధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే గ్రామ వాలంటీర్లను నియమిస్తున్నామని తెలిపారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందరికి అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్ళలో 25 లక్షల ఇళ్ళు నిరుపేద కుటుంబాలకు నిర్మించనున్నామని తెలిపారు. ఏడాదికి 4 లక్షల ఇళ్ల నిర్మిస్తామన్నారు. ఉగాది నుండి నిర్మాణాలు ప్రారంభించడం జరుతుందన్నారు. రెండేళ్ళల్లో అన్ని పాఠశాలలకు మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంత్లో ఉన్న ప్రతి సమస్య ఈ ఐదేళ్ళలో పరిష్కరిస్తామన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రం చేయాలన్న ప్రజల మనోభావాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు.

ఇటీవల అసంబీకల ఎన్నికల్లో తమపై జరిగిన దాడికి తమకు న్యాయం జరగలేదని ఈ ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందని అన్నారు. బొబ్బిలి బాలాజీ కెమికల్స్‌లో నిన్న జరిగిన ప్రమాదకర సంఘటనకు సానుభూతి తెలిపుతూ ఆ ప్రాంతాన్ని సందర్శిస్తానని ఇప్పటికే మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్సగ్రేషియా ప్రభుత్వ ప్రకటించిందని యాజమాన్యం ద్వారా ఒక్కోకుటుంబానికి 15 లక్షల అందిస్తుందని అన్నారు. మృతుల అంత్యక్రియలు నిమిత్తం 25 వేల రూపాయలు అందజేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.హరిజవ హర్‌లాల్, జిల్లా ఎస్పీ రాజకుమారి, ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, బడుకొండ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛ నగరం

### :మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ




విజయనగరం : బహిరంగ మలవిసర్జన రహిత (ఓపెన్ డిఫెకేషన్ ఫ్రీ-ఓడిఎఫ్) నగరంగా విజయనగరంను రూపొందించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజయనగరం మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయనగరం పురపాలక సంఘం సంయుక్తంగా శనివారం ఉదయం విజయనగరం పట్టణంలో ఓడిఎఫ్ అవగాహనా ర్యాలీని గంటస్తంభం నుండి కస్పా పాఠశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కస్పా పాఠశాలలో పరిసరాలను పరిశు భ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రజా మరుగుదొడ్లు, పబ్లిక్ టాయిలెట్లను వినియోగించడం ద్వారా విజయనగరం నగరాన్ని ఓడిఎఫ్ నగరంగా రూపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజల చైతన్యం, భాగస్వామ్యంతోనే స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛవిజయనగరం రూపొందుతుందని అభిప్రాయపడ్డారు. కాలుష్య నియంత్రణ మండలి ఇఇ టి.సుదర్శనం మాట్లాడుతూ ప్రజలు బహిరంగ మలవిసర్జన వలన అనారోగ్యాలకు గురవుతున్నారని తెలియజేస్తూ, ప్రజా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించేవిధంగా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.రత్నదీపక్, పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ, సంకల్ప సొసైటీ అధ్యక్షుడు కృష్ణ, పురపాలక శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని మధ్యాహ్న భోజన పథకం



ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని శనివారం మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోమన చిన్నారావు ప్రకాష్ నగర్ లో గల జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించారు ఈ భోజన పథకాన్ని చూసిన ఆయన చలించిపోయారు విద్యార్థులకు ఇస్తున్న భోజనం

బియ్యంలో నాణ్యత లేకుండా మరియు కూరల్లో కూడా నాణ్యత లేకపోవడం చూసి ఆయన ఈ పరిస్థితి చాలా విచారకరమని ఆయన వాపోయారు దీనిపై జీవీఎంసీ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## 48వ వార్డు జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాలలో బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ



ములగాడ: జీవీఎంసీ 48 వ వార్డు పరిధిలోగల ప్రకాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాటూరి చిన్నారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం గౌతమ బుద్ధుని పండితులు విద్యార్థులకు గౌతమ బుద్ధుని ధర్మ ప్రవచనాలు పద్యాలు వివరించారు అనంతరం చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ ధ్యానం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రతిభను చూపించి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు ఇటువంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకొని రావాలని ఈ విగ్రహావిష్కరణ నా చేతుల మీదగా చేయడం చాలా ఆనందంగా ఆయన అన్నారు ఇదే విధంగా హనుమంతరావు ధర్మారావు చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకు వంద మందికి పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ రాజేశ్వరిదేవి శ్రీదేవి స్రవంతి దోమచిన్నారావు మాటూరి శ్రీనివాసరావు ఇతరులు పాల్గొన్నారు.



*విశాఖపట్నంలో నూతనంగా డీసీపీ 2 గా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ భాస్కర్ బిల్లా (IPS) గారిని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో లా అండ్ ఆర్డర్ విషయం లో ప్రజలు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని అలాంటివి ఈ ప్రభుత్వం లో పునరావృతం కాకుండా చూడాలని కోరారు.*

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి.ఈరంకి.జగన్నాధరావు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



*వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాల. రాజేష్ కుమార్, బమ్మిడి. సంతోష్ కుమార్ కలిసి కర్ణాటకలో బళ్లారి నందు గల గాలి. జనార్ధనరెడ్డి గారిని అతని నివాసంలో సంప్రదాయంగా కలిసి పూలమాలతో, శాలువాతో సత్కరించి వినాయకుని ప్రతిమను జ్ఞాపికగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ మీరు ఇద్దరు ప్రతేకంగా విశాఖపట్నం నుంచి నన్ను కలవడానికి వచ్చినందుకు ధన్యవాదాలు అని తెలిపి ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహనరెడ్డి 151 అసెంబ్లీ సీట్లు తో గెలవడం చాలా హర్షదాయకం అని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరడం జరిగినది.*

### *జూన్ 19వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు*

అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి హుండీలను ది.19-6-2019 తేదీన ఉదయం 7-30 ని.లకు తెరుచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు భక్తులకు,గ్రామస్థులకు యావన్మందికి తెలియజేయడమైనది.

# మన్యంలో తాగునీరు, వైద్యమందించాలి

- కెజిహెచ్‌లో గిరిజనులకు మెరుగైన వైద్యమందించాలి
- కలెక్టర్‌కు వివరించిన శాసన సభ్యులు
- సూపరింటెండెంట్‌ను కోరిన అరకు శాసన సభ్యుడు చెట్టి ఫల్గుణ



అరకుః గిరిజన ప్రాంత సమస్యలపై జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌కు అరకు శాసనసభ్యుడు చెట్టి ఫల్గుణ, పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి వివరించారు. శనివారం ఉదయం నూతననంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసారు. నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నేటికి అనేక గిరిజన గ్రామాలలో మంచినీరు లభించడం లేదని, రహదారులు సరిగా లేవని కలెక్టర్‌కు వివరించారు. పర్యాటక ప్రాంతంగా నిలుస్తున్న అరకు వేలీలో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్యం తదితర అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. వీటిపై జిల్లా కలెక్టర్ సానకూలంగా స్పందించారు. అదే విధంగా ముంచింగ్‌పుట్‌లో 50 పడకల అసుపత్రి మంజూరైందని వెల్లడించారు.

### కెజిహెచ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఫల్గుణ..


అరకు శాసన సభ్యుడు చెట్టి ఫల్గుణ కెజిహెచ్‌ను సందర్శించారు. వివిధ ప్రమాదాలలో గాయపడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజనుల ఆరోగ్య పరిస్తితిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. వీరికి అందిస్తున్న వైద్య చికిత్సల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ అర్జున్‌తో సమావేశమయ్యారు. గిరిజన ప్రాంతం నుంచి వచ్చే అధిక మంది రక్తహీనత సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, వీరికి తగిన చికిత్స, అత్యవసర సమయాల్లో రక్తం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను కోరారు. గిరిజనులకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

సూపరిండెంట్ అర్జున్ మాట్లాడుతూ గిరిజనులకు అత్యవసర సమయాలలో రక్తాన్ని కెజిహెచ్ రక్తనిధి కేంద్ర నుంచి అందించడం జరుగుతోందన్నారు. వైద్యులతో వచ్చే కుటుంబ సభ్యులు ఉండటానికి ప్రత్యేకంగా వసతి సైతం కల్పిస్తున్నామని, దీనిని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## దిగ్విజయ్ ఓటమి...

# ఈ సాధువు చావుకొచ్చింది!



భోపాల్: తాజా సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి దిగ్విజయ్ సింగ్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. అయితే సార్వత్రిక ఎన్నికల్లో డిగ్గీరాజా గెలవాలని ఆయన తరపున స్వామి వైరాగ్యానంద అనే సాధువు పూజలు, యాగాలు నిర్వహించారు. ఎన్నికల్లో దిగ్విజయ్ కచ్చితంగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. లేని పక్షంలో తనకు తాను సజీవ సమాధి చేసుకుంటానని హామీ ఇచ్చారు. కానీ, మోదీ హవాతో దేశవ్యాప్తంగా అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న భాజపా.. భోపాల్‌లోనూ జెండా ఎగురవేసింది. దీంతో ఇచ్చిన మాటను ఎప్పుడు నిలబెట్టుకుంటారంటూ సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు ఆ సాధువును ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఇక చేసేది లేక ఆ స్వామిజీ లాయర్ సాయంతో భోపాల్ కలెక్టర్ని సంప్రదించారు. ఇచ్చిన మాట ప్రకారం తనని తాను సమాధి చేసుకోవడానికి అనుమతించాలని దరఖాస్తు చేసుకున్నారు. అందుకు ఆదివారం మధ్యాహ్నం 2.11గంటలకు ముహూర్తం నిర్ణయించినట్లు లేఖలో పేర్కొన్నారు.

"ప్రస్తుతం నేను కమాఖ్యధామ్‌లో నివాసముంటున్నాను. ఎన్నికల సందర్భంగా నేను ఇచ్చిన మాట ప్రకారం.. జూన్ 16 మధ్యాహ్నం 2.11గంటలకు సమాధి చేసుకోవడానికి నన్ను అనుమతించండి. అందుకుగాను స్థలాన్ని కేటాయించి నా మత సాంప్రదాయాల్ని గౌరవించేలా నాకు అధికారులు సహకరిస్తారని విశ్వసిస్తున్నాను" అని వైరాగ్యనంద్ లేఖలో రాసుకొచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ తరుణ్ కుమార్ పిఠోడే అందుకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. అలాగే దరఖాస్తుదారుడు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల్లో భోపాల్ నుంచి పోటీ చేసిన దిగ్విజయ్ భాజపా అభ్యర్థి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ చేతిలో ఓటమిపాలయ్యారు. దీంతో డిగ్గీరాజా ఓటమి సాధువు చావుకొచ్చిందని నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యోక్తులు విసురుతున్నారు.

# చంద్రుడిపై అడుగుపెట్టే తొలి మహిళ ఎవరో?

## ఆ 12 మందిలో ఒకరికే ఛాన్స్

వాషింగ్టన్: దాదాపు 50 ఏళ్లు గడిచిన అనంతరం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా చంద్రుడిపైకి తిరిగి మనుషులను పంపేందుకు సిద్ధమవుతోంది. 2024 నాటికి చంద్రుడిపై కాలుమోపేందుకు భారీగా ప్రణాళికలు రచిస్తోంది. మార్స్‌పైకి మానవసహిత యాత్ర చేపట్టాలంటే బేస్ స్టేషన్‌గా మారే చంద్రుడిపై ప్రయోగాలు ఎంతో కీలకమని అ సంస్థ భావిస్తోంది. ఈ మిషన్‌లో భాగంగా వెళ్లే బ ృందంలో తొలిసారిగా ఓ మహిళ కూడా ఉండనుందని నాసా వెల్లడించింది. చందమామపై కాలుమోపే తొలి మహిళగా ఆ అద ృష్టం ఎవరిని వరించనుందో ఇప్పుడు చర్చ జరుగుతోంది.

చంద్రుడిపై మహిళను దించే 'ఆర్టెమిస్'

చంద్రుడిపైన మహిళా వ్యోమగామిని దించేందుకు చేపట్టిన ప్రాజెక్టుకు అమెరికా అంతరిక్ష సంస్థ 'ఆర్టెమిస్' అని పేరు పెట్టింది. గ్రీక్ పురాణాల్లో చందమామ దేవత అయిన ఆర్టెమిస్ పేరును ఈ ప్రాజెక్టుకు ఖరారుచేశారు. ఆర్టెమిస్.. అపోలోకు కవల సోదరి. అపోలో పేరిట 1969 నుంచి 1972 మధ్య కాలంలో 12 మంది వ్యోమగాములను నాసా చంద్రుడి మీదకు పంపింది.

**మహిళా జాతి తొలి ప్రతినిధి ఎవరు?**

ప్రస్తుతం నాసాకు 12 మంది మహిళా వ్యోమగాములు అందుబాటులో ఉన్నారు. చంద్రుడిపైకి పంపించేందుకు వీరి నుంచే ఒకరిని ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 40 నుంచి 53 ఏళ్ల వయస్సు ఉన్న వీరిలో మాజీ మిలటరీ పైలట్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ఉన్నారు. నాసా మూన్ మిషన్‌కు ఉండే డెడ్‌లైన్ బట్టి చూస్తే కొత్తవారిని కాకుండా అనుభవం ఉన్న మహిళా వ్యోమగాములకే చంద్రుడిపై అడుగుపెట్టే అవకాశం దక్కుతుందని నిపుణులు, మాజీ వ్యోమగాములు భావిస్తున్నారు.

**రేసులో పలువురు..**

'చంద్రుడిపై అడుగుపెట్టేందుకు నేను సిద్ధమే..' అని తొలి మహిళా స్పేస్ షటిల్ కమాండర్ అయిన ఐలీన్ కొలిన్స్ తెలిపారు. 1990-2000 మధ్య కాలంలో ఆమె నాసా కోసం పనిచేశారు. ఈ నెలాఖరు వరకూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉండనున్న మహిళా వ్యోమగామి అన్నే మెక్‌క్లెయిన్ కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో ఉన్న క్రిస్టినా కోచ్.. అంతరిక్షంలో ఎక్కువ కాలం గడిపిన మహిళగా రికార్డు స ృష్టించబోతున్నారు. 'నేనైతే కోచ్, మెక్‌క్లెయిన్‌లకే నా తొలి ప్రాధాన్యం ఇస్తాను' అని నేషనల్ స్పేస్ సొసైటీ గవర్నర్ అయిన జానెట్ ఐవే తెలిపారు. వీరిద్దరూ కలిసి గత మార్చిలో స్పేస్‌వాక్ చేసిన తొలి మహిళా బ ృందంగా దాదాపు రికార్డు స ృష్టించేవారు. చివరి నిమిషంలో కొన్ని సాంకేతిక కారణాలతో తన స్థానాన్ని పురుష వ్యోమగామి అయిన నిక్ హేగ్‌కు ఇచ్చింది.



మరోవైపు ఎంతో అనుభవం కలిగిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌కు ఈ అద ృష్టం దక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని పలువురు నిపుణులు చెబుతున్నారు. మూడో స్పేస్ మిషన్‌కు సిద్ధమవుతున్న సునీతా.. 2024 నాటికి 58 ఏళ్ల వయస్సుకు చేరుకుంటుంది.

నాసాను స్థాపించిన అనంతరం వ్యోమగాములను కేవలం సైన్యం నుంచి మాత్రమే తీసుకునేవారు. వారంతా మగవారే అయి ఉండేవారు. 1969 నుంచి 1972 వరకూ మూన్‌వాక్ చేపట్టిన 12 మంది వ్యోమగాములు మగవారే. 1983లో సాలీ రైడ్ అంతరిక్షంలోకి వెళ్లిన తొలి అమెరికన్ మహిళగా రికార్డు స ృష్టించారు.

## చెక్కు చెదరని 40వేల ఏళ్ల నాటి తోడేలు తల



సైబీరియా: కొన్ని నెలలు, సంవత్సరాల క్రితం మరణించిన జంతువుల కళేబరాలు అప్పుడప్పుడు బయటపడుతూ ఉంటాయి. వాటి ఎముకల ఆధారంగా ఆ జంతువు ఎన్నేళ్ల క్రితం చనిపోయిందో అంచనా వేస్తుంటారు. సైబీరియాలో దొరికిన ఓ కళేబరాన్ని చూస్తే ఆ జంతువు ఇటీవల మరణించి ఉంటుందని అనిపిస్తుంది. కానీ ఆ తోడేలు 40 వేల ఏళ్ల క్రితం చనిపోయిందని పరిశోధనల్లో తేలింది. తోడేలు చనిపోయాక దాని తల భాగం మంచులో కూరుకుపోవడంతో తోలు, నాలుక, పళ్లు, మెదడు సహా తలలోని ఇతర భాగాలన్ని చెక్కు చెదరకుండా ఉన్నాయని పరిశోధనలు తెలిపాయి. మముత్‌లు నివసించిన కాలంలోనే ఈ రకం తోడేళ్లు భూమిపై ఉండేవని మముత్‌లతోపాటు ఇవి కూడా అంతరించి పోయాయని వెల్లడించారు.

# మహిళలు, బాలలపై దాడులు, ప్రమాదాలను నియంత్రణకు చర్యలు

**: జిల్లా నూతన ఎస్పీ బి. రాజకుమారి**



విజయనగరం: జిల్లా ఎస్పీగా బి. రాజకుమారి, (ఐ.పి.ఎస్.),జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలు శాంతికాముకులు, సౌమ్యులు అని తనకు ప్రాథమికంగా అందిన సమాచారమన్నారు.ప్రజల సహకారంతో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడతామన్నారు. ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నిస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, యాజమాన్యాలు, నాయకులతో మాట్లాడి, చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో మహిళలు, బాలలపై జరిగే దాడులను నియంత్రించేందుకు, బాలల సంరక్షణకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ తరహా నేరాలు చాలా వరకు అవగాహనారాహిత్యం వలనే జరుగుతున్నాయన్నారు. కావున, ఈ నేరాల నియంత్రణకుప్రజలలో చైతన్యం తీసుకొని వచ్చి, చట్టాల పట్ల అవగాహన కల్పిస్తామన్నారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లోగల పరిశ్రమలో ప్రమాదం గురించి విచారణ చేపడుతున్నామని, ఈ సంఘటనలో యాజమాన్యం తప్పిదం ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విధానాలు, మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో బెల్టు షాపుల నియంత్రణ మరియు ఇసుక అక్రమ రవాణాను నియంత్రిస్తామన్నారు. ఇందుకుగాను ఎక్సైజ్ ,రెవెన్యూ శాఖల సహకారం, సమన్వయంతో చర్యలు చేపడుతామన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ, చేదన ,రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహనరరావు, పార్వతీపురం ఎఎస్పీ సుమిత్ గరుడ్, ఎస్‌బి డిఎస్పీ సి. మురళీ నాయుడు, ట్రాఫిక్ డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీలు బి. మోహనరావు, సిహెచ్. పాపారావు, సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, సిఐలు వెంకటప్పారావు, జి. రామకృష్ణ, ఎర్రంనాయుడు, శ్రీహరిరాజు, రమేష్, ఎలియాస్ అహ్మద్, రెడ్డి శ్రీనివాసరావు, ప్రభాకరరావు,ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ,రమేష్,శంకరరావు,కమ్యూనికేషన్ సిఐ రమణ మూర్తి, పలువురుఎస్‌లు,ఆర్ఎస్ఐలు, పోలీసు అసోసియేషన్ రాష్ట్రఉపాధ్యక్షులు కె. శ్రీనివాసరావు, మరియు ఇతర పోలీసు అధికారులు కలసి, పుష్ప గుచ్ఛంలు అందించి,శుభాకాంక్షలు తెలిపారు.

## సార్వత్రిక విద్యా పీఠం ఫలితాలు

విజయనగరం : రాష్ట్ర సార్వత్రిక విద్యా పీఠం ఫలితాలు శనివారం విడుదలైయ్యాయి. 2018-19 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో 2,587 మంది హాజరుకాగా...1313 మంది, (ఉత్తీర్ణ శాతం 50.85) ఇంటర్‌లో ఇంటర్‌లో 1857 మంది హాజరుకాగా 768 మంది ఉత్తీర్ణ కాగా 41.36 శాతం వచ్చింది. రివేల్యూయేషన్ రివెరిఫికేషన్ 17వ తేదీ నుండి 27వరకు అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలిపారు. సంప్లమెంటరీ పరీక్షలకు 11వ తేదీ నుండి 18 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఏ విధమైన అపరాధరుసుం లేదని పేర్కొన్నారు. 22వ తేదీ నుండి 25 రూపాయలు, 25 అనంతరం 50 రూపాయలు పరీక్షరుసుంతో చెల్లించాలని తెలిపారు.

## "జగన్ ఆస్థానం" పుస్తకావిష్కరణ



విజయనగరం: జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, రాష్ట్ర తెలుగుభాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ రాసిన " వై ఎస్ జగన్ ఆస్థానం" పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి శనివారం ఉదయం జిల్లా పరిషత్ అతిథిగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబద్ధతకు మారుపేరైన ముఖ్యమంత్రి జగన్ అని, జగన్ గురించి మరియు ఆయన కేబినెట్‌లో గల 25 మంది మంత్రుల జీవిత, రాజకీయ నేపథ్యం గురించి సమగ్ర విశ్లేషణతో రచయిత రాసిన పుస్తకం బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, రచయిత గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "భావ తరంగాలు" ఆవిష్కరణ



విజయనగరం: స్థానిక గురజాడ గ్రంథాలయంలో మహారాజా విశ్రాంతి ఆంగ్లోపన్యాసకులు కవి, రచయిత, పండితులు కొటికెలపూడి కూర్మనాథం 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె మంగిపూడి రాధిక రచించిన "భావ తరంగాలు" తెలుగు కవితల సంకలనాన్ని ప్రసిద్ధ ఆడిటర్ పూసర్ల రామచంద్రరావు ఆవిస్కరించారు. సాగిశివ సీతారామరాజు స్మారకకళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా నాలుగెస్సుల రాజు వ్యవహరించారు. పుస్తకసమీక్షను జి.వి.చలం, బి.హెచ్.స్వ్యాలక్ష్మి, విశ్రాంతి ఆచార్యులు ఏ.రాఘవరావు పాల్గొన్నారు. సభకు ముందు కీ.శే.కూర్మనాథం చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## 2022లోఎవరితోనూ పొత్తు ఉండదు: సింధియా

లఖ్‌నవూ: తాజా ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న కాంగ్రెస్.. వరుస సమీక్షలతో జరిగిన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తోంది. రెండు రోజుల క్రితం రాష్ట్రంలో పర్యటించి పలు వర్గాలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ భేటీ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పార్టీ మరో ప్రధాన కార్యదర్శి, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జిగా ఉన్న జ్యోతిరాదిత్య సింధియా పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

## కరాటేలో అంతర్జాతీయ పతకాలు: కలెక్టర్ ప్రశంస



విజయనగరం : జిల్లాలోని ఉత్తమ క్రీడాకారులాగా జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఉత్తమ పతకాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అభినందించారు. కరాటే పోటీల్లో గిరిశం డిజిటల్ స్కూల్ విద్యార్థులు ఈనెల 2,3, తేదీల్లో రాయగడ జిల్లా పరన్‌గర్‌లో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2019 పోటీల్లో పతకాలు సాధించారు. వి.లక్ష్మీనారాయణ (బరువు 25-30) బంగారు పతకం, ఎం.రేవంత్ (బరువు 20-25), బంగారుపతకం,కె.రాకేశ్ (బరువు15-20) , కాంస్య పతకాలు సాధించారు. 2019 ఫిబ్రవరిలో వైజాగ్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్, కాంస్య,సిల్వర్ పతకాలను సాధించారు. శనివారం కలెక్టర్ చాంబర్లో పతకాలను విజేతల మెడలో వేసి, షీల్డ్ అందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ తీసుకునేలా ప్రోత్సహించాలని, శారీరక దారుఢ్యం, మానసిక చురుకుదనం, మేథోశక్తి, ఆరోగ్యం తద్వారా వస్తాయన్నారు. విద్యతోపాటు క్రీడలుంటేనే వారు మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటారని అన్నారు. ప్రతి స్కూల్‌లో క్రీడాస్థలం, పరిశుభ్రత, ప్లాన్‌టేషన్ తదితర అంశాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ సాగర్ కరస్పాండెంట్ ఎస్.రఫ్రిజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో నమ్మాళ్వార్‌కు పంచామృతాభిషేకలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఉదయం నమ్మాళ్వార్ తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని పంచామృతాభిషేకాలు గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులు చామర్తి రమేష్, భద్రం విద్యాసాగర్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ నమ్మాళ్వార్‌కు అభిషేకము, అర్చన తదితర పూజలు గావించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ,ప్రకాష్, శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్.ఐ అరెస్ట్

విజయనగరం: తాను సబ్ ఇన్‌ఫర్టనని...తనకు డిఐజికి చాలా పరిచయం ఉందని పలువురిని నమ్మించి హెూం గార్డ్ ఉద్యోగాలు ఇప్పి స్తానని చెప్పి నిరుద్యోగుల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న బంకపల్లి ప్రసాద్ (నకిలీ ఎస్.ఐ)ని శనివారం చీపురుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు ఇంకా దర్యాప్తులో ఉంది. ఇతని మీద భీమవరం టూటౌన్‌లో ఇప్పటికే కేసు నమోదు అయింది. అయితే ఆ సమాచారం మేరకు చీపురుపల్లిలో అనుమానస్పందంగా తిరుగుతున్న ఇతనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ పదోతరగతి, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫలితాలను విడుదల చేశారు. ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు దాదాపు లక్షమంది విద్యార్థులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. పాదర్శకత, జవాబుదారీతనంతో కూడిన అవినీతి రహిత పాలనే తమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఓపెన్ విద్యపై ఉన్న విమర్శలు, అపోహలను తొలగించి.. ఓపెన్ విద్యావిధానాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# దాన్ని వ్యాధిగా ఎలా నిర్ధారిస్తారు?

## 63కు చేరిన మెదడు వాపు మృతుల సంఖ్య



పట్నా: బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో చిన్నారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. మెదడు వాపు వ్యాధి లక్షణాలున్న బాధిత చిన్నారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ఇప్పటికీ ఈ వ్యాధి లక్షణాల కారణంగా మృతి చెందిన చిన్నారుల సంఖ్య 63కు చేరుకుంది. కానీ అధికారులు మాత్రం అవి హైపోగ్లైసీమియా వల్ల సంభవిస్తున్న మరణాలేనంటూ నివేదికల మీద నివేదికలు విడుదల చేస్తున్నారు. మరోవైపు కొందరు ప్రభుత్వాధికారులు అనుసరిస్తున్న తీరు పట్ల వైద్య నిపుణులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు విడుదల చేస్తున్న నివేదికల్లో ఎంత మాత్రం నిజం లేదంటూ కొట్టిపారేస్తున్నారు. హైపోగ్లైసీమియా అనేది ఒక ప్రభావం మాత్రమేనని దాన్ని వ్యాధిగా ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ నివేదికల విషయంలో ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. దీని మీద శ్రద్ధ పెట్టకపోతే మరిన్ని మరణాలు నమోదవుతాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా శుక్రవారం సాయంత్రం సరిగ్గా 6గంటల సమయంలో ప్రభుత్వం మరో నివేదిక విడుదల చేసింది. 63 మంది చిన్నారులు హైపోగ్లైసీమియా వల్లే చనిపోయారని, అక్కడ పరిస్థితిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మంగళ్ పాండే సైతం పరిస్థితి సమీక్షించారని ఆ నివేదికలో వెల్లడించింది.

ఈ నెల 1 నుంచి నిన్నటి వరకు అక్యూట్ ఎన్సెఫాలిటీస్ సిండ్రోమ్ కారణంగా జిల్లాలోని శ్రీ కృష్ణ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో 178 మంది, , స్థానిక కేజ్రీవాల్ ఆసుపత్రిలో 72 చిన్నారులు చికిత్స పొందుతున్నారు. ఇందులో రెండు ఆసుపత్రుల్లో కలిపి 63 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారు. కృష్ణ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో 9 మంది చిన్నారుల పరిస్థితి విషమంగా ఉంది. ఇక కేజ్రీవాల్ ఆసుపత్రిలో 5మంది పరిస్థితీ ఇంతే. ఆయా ఆసుపత్రుల్లో రోగులకు కావల్సిన వసతులైతే పెంచుతున్నారు గానీ వ్యాధికి సంబంధించి అంచనాకు రాలేకపోతున్నారు. ఈ ఘటనపై స్పందించిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆయా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కారణాలను విశ్లేషించి త్వరగా చిన్నారుల మరణాలను నియంత్రించాలని సూచించారు.

# ఘనంగా ప్రారంభమైన విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి సన్యాసదీక్షాక్రతువు

- వేదోక్తంగా మొదటిరోజు ప్రారంభమైన బాలస్వామి తురీయాశ్రమదీక్షా స్వీకారం
- బాలస్వామి జననీ జనకులు హనుమంతరావు, ప్రభావతమ్మలకు పాదపూజ
- అనంతరం సన్యాసాంగ, చతుష్కృత్య, ప్రాయశ్చిత్త కర్మలు
- కూష్మాండ, పురుషసూక్త, ప్రాజాపత్య, వైశ్వానర హెూమాలు
- నమక చమక మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు
- మత్తూరు సంస్కృత పండితుల వేదాశీర్వచనాలు
- మహాస్వామి ఆశీర్వచనం గైకొన్న రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులు







విజయవాడః జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి దివ్య ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి సన్యాసదీక్షా స్వీకార మహెూత్సవం విజయవాడలో ప్రతిష్టాత్మకమైన విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి నియామక ప్రక్రియ వేదోక్తంగా ప్రారంభమైంది. విజయవాడ కనకదుర్గమ్మ పాదాల సాక్షిగా గణపతి సచ్చిదానందస్వామి ఆశ్రమ ప్రాంగణంలో శనివారం ఉదయం మొదలైన ఈ క్రతువు నభూతో నభవిష్యత్తుగా సాగిపోతోంది. ఉత్తరాధికారి తురీయాశ్రమదీక్షా స్వీకారం చేస్తున్న శ్రీ కిరణ్ కుమార్ శర్మ శనివారం ఉదయం మహా గణపతికి, అమ్మవారికీ సభక్తిపూర్వకంగా పూజలు నిర్వహించారు. సన్యాస దీక్షా స్వీకరణకు సమాయత్తమయ్యారు. ఈ సన్యాస దీక్షా స్వీకరణ మూడు రోజుల పాటు పరమహంస పరివ్రాజకాచార్యులు, అపరశంకరులు విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పర్యవేక్షణలో పావన కృష్ణా నదీ తీరాన కొనసాగుతోంది.

సన్యాసదీక్షా స్వీకరణ కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు శనివారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి శారదా చంద్రమౌళీశ్వరులకు అర్చన చేశారు. నమక చమక మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలను నిర్వహించారు. విశేష సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మరోవైపు బాలస్వామి సన్యాసదీక్షా స్వీకారానికి కూడా శ్రీకారం చుట్టారు. ప్రపంచంలోనే సంస్కృత జనపదంగా పేరు గాంచిన కన్నడ సీమకు చెందిన మత్తూరు వేదపండితులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపడుతున్నారు. ముందుగా బాలస్వామి తన జననీజనకులైన పోనంగి హనుమంతరావు, ప్రభావతమ్మలకు పాదపూజ నిర్వహించారు. తన సంన్యాస దీక్షా క్రతువు వారి అనుమతితో తీసుకున్నారు. అనంతరం గణపతి పూజ నిర్వహింప జేశారు. అనంతరం సన్యాసాంగ, చతుష్కృత్య, ప్రాయశ్చిత్త కర్మలు జరిపించారు. కూష్మాండ, పురుషసూక్త, ప్రాజాపత్య, వైశ్వానర హెూమాలు చేపట్టారు. దశవిధ మహాదానాలు చేయించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజావళి తరలి వచ్చింది. వేదవేద్యులు, సంస్కృత తెలుగు పండితులు, తర్క సాంఖ్య, మీమాంస వేత్తలు భారీ సంఖ్యలో ఈ సన్యాసదీక్ష కార్యక్రమానికి హాజరయ్యారు.

శనివారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఉపసభాపతి కోన రఘుపతి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, అన్నంరెడ్డి అదీప్ రాజ్, తిప్పల నాగిరెడ్డి, కంబాల జోగులు జోగి రమేష్, జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి కృష్ణబాబు, సినీ హీరో శ్రీకాంత్ దంపతులు, సినీ నటి శారద తదితరులు పాల్గొని శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర స్వామి దీవెనలు పొందారు. శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనావళిని అలరించాయి.

ఈ కార్యక్రమాలన్ని శ్రీ శారదాపీఠం ట్రస్టీలు డి.నరసింహారెడ్డి, ఎన్. సుబ్బారావు, రొబ్బి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీ విశాఖ శారదా పీఠ ధర్మాధికారి కామేశ్వరశర్మ, ఆస్థాన పండితుడు కృష్ణశర్మ మరియు సిమ్స్ కాలేజీల అధినేత భరత్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

## పంచగ్రామాల భూసమస్య పరిష్కారమైనరోజే నిజమైన సంతోషం



సింహాచలం : సింహాచలం చుట్టుప్రక్కల పంచగ్రామాల ప్రజలకు రైతులకు పంచగ్రామల భుసమస్య పరిష్కరించిన రోజే నాకు నిజమైన సంతోషం అని నేను మంత్రిని అయినా అంత సంతోషం కల్గడం లేదని టూరిజం శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు . శనివారం సింహగిరి అప్పన్న ఆలయానికి విచ్చేసిన ఆయన కు ఆలయ సాంప్రదాయపరంగా అధికారులు స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేకా ర్చనలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం, లక్ష్మీ ఆలయంలో పూజలు అనంతరం బేడా మండపంలో వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అయనకు అందజేశారు .

అనంతరం మీడియాతో మాట్లడుతూ అప్పన్నను పంచగ్రామల భూసమస్య పరిష్కరించాలని కోరుకున్నానని, నేను మంత్రిని అయినా సరే భూ సమస్య పరిష్కారం జరిగిననాడే నాకు మనస్ఫూర్తిగా సంతోషం కలుగుతుందని నేను మంత్రిని అయిన వెంటనే దేవస్థానం ఈ ఓ ఇతర అదికారులతో సమావేశం ఏర్పాటు చేసానని గత ప్రభుత్వం ఇచ్చిన జీవో పై కోర్టులో కేసు ఉందని అది విత్ డ్రా చేసుకోమని కోరామని గత జీవో తో రైతులకు న్యాయం జరగదని కాని జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో భవన యజమానులు, రైతులకు అందరకి న్యాయం జరుగుతుందని, సింహచలం దేవస్థానానికి కూడా ప్రత్యామ్నాయంగా స్థలం డబ్బులు వస్తాయని సింహచలం తిరుపతిలాగా అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన వెంట 72వ వార్డు వైసీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



యుఎస్ నావికా సంస్థకు చెందిన నావ జాన్ పి మూర్తా భారత నౌకా దళానికి చెందిన ఐఎన్ఎస్ రణ్‌విజయ్‌తో నాలుగు రోజుల పాసేజ్ ఎక్సర్‌సైజ్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఇందులో భాగంగా ఇది విబిఎస్ఎస్, ఏంటీ ఎయిర్‌క్రాఫ్ట్ విన్యాసాలు ఫ్లైపాస్ట్ మరియు స్టీమ్‌పాస్ట్ తదితర విన్యాసాల్లో పాలుపంచుకుంది.
















Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com